అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 13 మార్చి 2024 పేజీలు : 04

## టిడిపిలో గుమ్మనూరు చేరికతో

# వేడెక్కిన గుంతకల్లు రాజకీయం

- టిడిపి అభ్యర్థి గుమ్మనూరు అయితే వైసీపీ అభ్యర్థి మార్పు తప్పదంటున్న పరిశీలకులు
- టిడిపి అభ్యర్థిగా గుమ్మనూరే అంటూ ముమ్మర ప్రచారం.. ఆత్మపరిశీలనలో వైసీపీ
- కర్ణాటకలో వైసీపీ అభ్యర్థి మార్పుపై చర్చలు

**పామిడి, మార్చి 12 ప్రభాతవార్త**

వైసీపీ ప్రభుత్వంలో కార్మికశాఖ మంత్రిగా ఉన్నటువంటి గుమ్మనూరు జయరాం ఆపార్టీకి మంత్రి పదవికి రాజీనామా చేసి టిడిపి చేరటం హాట్ టాపిక్‌గా మారిపోవటం ఫలితంగా గుంతకల్లు అసెంబ్లీ నియోజకవర్గంలో రాజకీయం వేడెక్కిందని చెప్పకనే చెప్పవచ్చు. ఇటీవల ఉండవల్లిలో జరిగిన బిసి గర్జనలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అద్యక్షులు నారా చంద్రబాబునాయుడు సమక్షంలో గుమ్మనూరు జయరాం టిడిపి తీర్థం పుచ్చుకోవటం తద్వార గుమ్మనూరు జయరాంకు నారా చంద్రబాబునాయుడు గుంతకల్లు అసెంబ్లీ టికెట్‌ను కేటాయిస్తున్నట్టు ముమ్మర ప్రచారం జరుగుతుండటం అందుకనుగుణంగా గుమ్మనూరు జయరాం సమీప బంధువు గుంతకల్లు, గుత్తి, పామిడి ప్రాంతాల్లోని టిడిపి ద్వితియశ్రేణి నాయకులతో నిరంతర చర్చలు జరుపుతూ పార్టీ కార్యాలయాలను సైతం ప్రారంభానికి శ్రీకారం చుడుతుండటం ద్వార రాజకీయ సమీకరణలు మారిపోతున్నాయని పలువురు వాఖ్యాని స్తున్నారు. అయితే ఇప్పటివరకూ జితేంద్రగౌడ్‌కే టికెట్ లభిస్తుందని విశ్వశిస్తున్న టిడిపి నాయకగణం, శ్రేణుల్లో గందరగోళ పరిస్థితి నెలకొంది. 2014లో గుంతకల్లులో టిడిపి ఎమ్మెల్యేగా విజయం సాధించిన జితేంద్రగౌడ్ 2019లో వైసీపీ అభ్యర్థి వై.వెంకట్రామిరెడ్డి చేతిలో ఓటమిని చవిచూసిన ఆయన ఇప్పటివరకూ ఆపార్టీ ఇన్‌చార్జ్‌గా కొనసాగుతూ ప్రస్తుత తరుణంలో తనకే టికెట్ వస్తుందన్న నమ్మకంతో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ శ్రేణులను ఉత్తేజపరుస్తున్నారు. గుత్తి పట్టణానికి చెందిన ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి వెంకటశివుడుయాదవ్ తన పేరుతో ట్రస్టును నెలకొల్పుకుని సేవా కార్యక్రమాలను చేపడుతూ తనకే టికెట్ వస్తుందని సహకరించాలని చెప్పుకొస్తూ అటు తన సామాజికవర్గాన్ని ఇటు టిడిపి శ్రేణులు, ప్రజలను అభ్యర్థిస్తున్నారు. గుంతకల్లు పట్టణంలో గుత్తి మాజీ ఎమ్మెల్యే పత్తిరాజ్‌గోపాల్ కుమార్తె డాక్టర్ పత్తి హిమబిందు 2019లో టిడిపి టికెట్‌ను ఆశించి భంగపడ్డారు. ఆమె తన భర్తతో కలిసి గుంతకల్లు పట్టణంలో నర్సింగ్‌హోంను నడుపుకుంటూ ఆపార్టీ డాక్టర్‌సెల్ జిల్లా అద్యక్షురాలిగా కొనసాగుతున్నారు. మహిళగా పార్టీకి చేసిన సేవలను గుర్తించి తనకు టికెట్‌ను కేటాయించాలని నారా చంద్రబాబునాయుడును అభ్యర్థించారు. ఇకపోతే పామిడి మండలం గజరాంపల్లికి చెందిన పెరుమాళ్ళ జీవానందరెడ్డి గతంలో వైఎస్ఆర్ పేరిట ట్రస్టును నెలకొల్పి వైసీపీలో ఉంటూ ఒకప్పుడు జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని అనంతపురం నుండి శ్రీశైలంకు పాదయాత్ర చేశారు. తదనంతరం కాంగ్రేస్‌లో చేరిన పెరుమాళ్ళ జీవానందరెడ్డి కొతకాలానికే ఆపార్టీని వీడి 2019 సార్వత్రిక ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో టిడిపి తీర్థం పుచ్చుకుని వైఎస్ఆర్ పేరిట ఉన్నటువంటి ట్రస్టును తన (పిజేఆర్) పేరిట మార్చుకుని అనునిత్యం సేవా కార్యక్రమాను చేపడుతూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూనే నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలంటూ పాదయాత్రను చేసి తరుచూ హైదరాబాద్, విజయవాడలో నారా చంద్రబాబునాయుడు, లోకేష్‌లను కలుస్తూ తనకే టికెట్ లభిస్తుందని ప్రకటించుకున్నారు. సామాజిక న్యాయం పేరుతో వైసీపీలో మారుతున్న రాజకీయ పరిణామాల నేపద్యంలో తన మంత్రి పదవికి పార్టీకి రాజీనామా చేసి టిడిపిలో చేరిన గుమ్మనూరు జయరాం పేరు అనూహ్యంగా తెరపైకి రావటంతో గుంతకల్లు టిడిపి టికెట్‌పై ఆశలు పెంచుకున్న జితేంద్రగౌడ్, వెంకటశివుడుయాదవ్, పత్తి హిమబిందు, పెరుమాళ్ళ జీవానందరెడ్డి ఆశలు అడియాశలు ఆయ్యాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఒక ఉన్నతమైన రాజకీయ కుటుంబం నుండి వచ్చిన జితేంద్రగౌడ్ ఎలాంటి ఆరోపణలు లేకుండా స్వచ్ఛతకు మారుపేరుగా నిలుస్తూ ఐదేళ్ళు అధికారపార్టీ ఎమ్మెల్యేగా ఐదేళ్ళు ప్రతిపక్షపార్టీ ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్నారని ప్రస్తుత నేపద్యంలో ఆయనకు కాకుండా వైసీపీ ప్రభుత్వంలో మంత్రిగా ఉంటూనే తన సొంత నియోజకవర్గం ఆలూరులో అవినీతి ఆరోపణలను ఎదుర్కొని ఆపార్టీ టికెట్‌ను ఆశించి భంగపడ్డ గుమ్మనూరు జయరాంకు టిడిపి టికెట్ కేటాయిస్తారని అధిష్టానవర్గాన్ని ప్రశ్నిస్తున్న టిడిపి శ్రేణులు జితేంద్రగౌడ్‌కే టికెట్‌ను కేటాయించాలని ర్యాలీలు, ప్రెస్‌మీట్‌ల ద్వార కోరుతుండండటం గమనార్హం. గుంతకల్లు టిడిపి టికెట్ గుమ్మనూరు జయరాంకు కేటాయిస్తే వైసీపీ అభ్యర్థిగా వై.వెంకట్రామిరెడ్డి గట్టి పోటీ ఇవ్వగలరా.. ఒకవేల వై.వెంకట్రామిరెడ్డి కాకుండా గుమ్మనూరు జయరాం సామాజికవర్గం వారిని ఆయనపై పోటీకి ఎన్నికల బరిలో నిలిపితే బాగుంటుందంటూ తమ అభ్యర్థి మార్పుపై అధికారపార్టీ మల్లగుల్లాలు పడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. టిడిపి అభ్యర్థి గుమ్మనూరు జయరాం అయితే వైసీపీ అభ ్యర్థి మార్పు తప్పదు అంటున్న పరిశీలకులు ప్రస్తుత క్రమంలో వైసీపీ అధిస్టానవర్గం ప్రకటించిన విధంగా శాంతమ్మను హిందూపురం పార్లమెంట్ నుండి కాకుండా గుంతకల్లు అసెంబ్లీ స్థానం నుండి బరిలో నిలుపుతూ హిందూపుం పార్లమెంట్‌కు ఒక స్వామిని ఖరారు చేసే యోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. వైసీపీ అధిష్టానవర్గం హిందూపురం పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించిన శాంతమ్మ గుంతకల్లు కోడలు కావటం ఇక్కడ నుండి టిడిపి గుమ్మనూరు జయరాంకు టికెట్ కేటాయిస్తుందని ముమ్మరంగా ప్రచారం జరుగుతున్న నేపద్యంలో అదే సామాజికవర్గానికి చెందిన శాంతమ్మను ఆయనపై పోటీకి నిలిపేందుకు అధికారపార్టీ ఓ నిర్ణయానికి వచ్చినట్టు బోగట్టా. గుమ్మనూరు జయరాం సోదరుడు నాగేంద్ర బళ్ళారి రూరల్ ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రిగా ఉండటం.. శాంతమ్మ సోదరుడు బళ్ళారి మాజీ ఎంపీ కావటంతో కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన గుంతకల్లు రాజకీయ మంతనాలన్నీ అక్కడే సాగుతున్నాయని ఈక్రమంలో మారుతున్న రాజకీయ సమీకరణల నేపద్యంలో గుంతకల్లు అధికార, ప్రతిపక్ష పార్టీ అభ్యర్థుల ఎంపిక రసవత్తరంగా మారిపోయిందని చెప్పకనే చెప్పవచ్చు. మరి ఎన్నికల కోడ్ వచ్చేలోపే గుంతకల్లు నియోజకవర్గం అభ్యర్థుల ఎంపికలో నెలకొన్న ఉత్కంఠతను అధికార, ప్రతిపక్ష పార్టీల అధినాయకత్వాలు తోలగిస్తాయా.. లేదా.. అన్నది వేచిచూడాల్సిందే.


గుమ్మనూరు జయరాం

# పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు సన్నద్ధం కావాలి


కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం కలెక్టరేట్, మార్చి 12 ప్రభాతవార్త**

ఎన్నికల కమీషన్ సూచనలను పాటించి పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని విధాల సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో మంగళవారం సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఆర్ఒలు, డిఎస్‌పిలు, ఏఆర్ఒలు, ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలు, ఈడిటిలతో జిల్లా ఎస్‌పి అన్బురాజన్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ ఏ క్షణమైనా వచ్చే అవకాశం వుందని ఎన్నికల కోసం సర్వం సన్నద్ధంగా వుండాలన్నారు. అసెంబ్లీ స్థాయిలో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని ఆర్ఒలను ఆదేశించడం జరిగిందని, ఎక్కడైనా పెండింగ్ వున్నా వెంటనే సమావేశాలు నిర్వహించాలన్నారు. ఆర్ఒలు సంబంధిత పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుని పనిచేయాలన్నారు. ఐటి అప్లికేషన్లపై పూర్తిస్థాయిలో అవగాహన వుండాలన్నారు. ఎన్నికలు మానిటర్ చేయడానికి జిల్లా స్థాయిలో కమాండ్ కంట్రోల్ రూము ఏర్పాటు చేస్తామన్నారు. ఎంసిసి, ఈఎస్ఎంఎస్, సివిజిల్, తదితర వాటి నుండి ఎలాంటి ఫిర్యాదు వచ్చినా సంబంధిత అధికారులకు పంపించడం జరుగుతుందన్నారు. వచ్చే రెండు రోజుల్లోపు సెబ్, ఐటి టీమ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలోని అంతర్‌రాష్ట్ర సరిహద్దుల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని, అక్కడ ప్రతి వాహనాలను ఖచ్చితంగా తనిఖీ చేయాలని అక్కడి నుండి రిపోర్టులు అందించాలన్నారు. కళ్యాణదుర్గం, రాయదుర్గం, ఉరవకొండ, రాప్తాడు నియోజకవర్గాల పరిధిలో అంతర్‌రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో అధికారులతో సమన్వయం వుండాలన్నారు. అంతర్‌రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల నుండి ఎలాంటి సమస్యలు వస్తాయనేది ప్రతి రోజు రిపోర్టులను అందచేయాలన్నారు. కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి, చిత్రదుర్గ, తుమకూరు జిల్లాల కలెక్టర్లు, ఎస్‌పిలు, అధికారులతో అంతర్‌రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన చర్యలపై గూగుల్ మీట్ ద్వారా సమావేశాలు నిర్వహించి చర్చించడం జరిగిందన్నారు. అంతర్‌రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల బలోపేతంపై సమన్వయం అవసరమన్నారు. రౌడీషీటర్లను సైతం గుర్తించి ఎన్నికలు సజావుగా నిర్వహించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో అధికారులు నిరంతరం అప్రమత్తంగా వుండాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి అన్బురాజన్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికల నేపథ్యంలో అధికారులు, పోలీసుల మధ్య సమన్వయం అత్యంత కీలకమన్నారు. క్షేత్రస్థాయిలో, గ్రామ, మండల స్థాయిలో కూడా అధికారుల మధ్య ప్రతి రోజు సమన్వయం వుండాలన్నారు. జిల్లాలో స్టాటిక్, డైనమిక్ చెక్‌పోస్టులు నడుస్తున్నాయని, అక్కడ సీజర్స్ ముఖ్యమన్నారు. క్రిటికల్, వల్నరబుల్ ప్రాంతాల్లో విలేజ్ అసెస్మెంట్ రిపోర్టు తీసుకోవాలన్నారు. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, నగరపాలక సంస్థ కమీనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్ నిదియాదేవి, డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, డిఐఒ రవిశంకర్, ఆర్ఒలు, డిఎస్‌పిలు, ఏఆర్ఒలు, ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలు, ఈడిటిలు, తదితరులు పాల్గొన్నారు.


హాజరైన అధికారులు

## అభివృద్ధి కోసం బిజెపితో కలిశామని

# తెలుగుదేశం-జనసేన చెబితే ఆశ్చర్యమేస్తోంది

- టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు ఎందుకు కూటమిగా కలిశారో ప్రజలకు సమాదానం చెప్పాలి
- బిజెపితో చేసుకున్న ఒప్పందాన్ని బయట పెట్టాలి - మాజీ మంత్రి డాక్టర్ శైలజానాథ్

**అనంతపురం, మార్చి 12 ప్రభాతవార్త బ్యూరో**

తెలుగుదేశం,జనసేన, బిజెపి పార్టీలు గతంలో ఒకరినొకరు తిట్టుకున్నారు. ఇప్పుడు ఆ మూడు పార్టీలు ఎందుకు కలిశాయో ప్రజలకు సమాధానం చెప్పాలని అని కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి డాక్టర్ శైలజానాథ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసమే కూటమిగా ఏర్పడ్డామని, పొత్తులు పెట్టుకున్నామని వారు చెబుతుంటే ఆశ్చర్యమేస్తోంది. ఆయన అభిప్రాయపడ్డారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మాజీ పిసిసి అధ్యక్షులు శైలజానాథ్ మాట్లాడుతూ.. బిజెపి, టిడిపి, జనసేన పార్టీలు ఒకరు నొకరు విపరీతమైన ఆరోపణలు చేసుకున్న వాళ్లే, అభివృద్ధి కోసం కాకుండా దేనికి కలిసారో చెప్పాల్సిన బాధ్యత ముగ్గురిపై ఉంది. ప్రత్యేక హోదా ఇస్తామని, విశాఖ రైల్వే జోన్, విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ చేయమని, పోలవరం మేమే కట్టిస్తామని మోదీ, అమిత్‌షా మీకు చెప్పాడా..? లేక మీ మధ్య కుదిరిన అగ్రిమెంట్ ఏదో రాష్ట్ర ప్రజలకు చెప్పాలి ఆయన డిమాండ్ చేశారు. 400 ఎంపి సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తామని మోడీ చెప్పారు. అలాంటి వారితో టిడిపి, జనసేన ఎలా కలుస్తారు ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కాకుండా అధికారం కోసం మేము కలిశాము అని చెప్పండి. రాష్ట్ర అభివృద్ధికి కోసం అని ఎందుకు చెబుతున్నారని ఆయన వ్యంగంగా ప్రశ్నించారు. సిఎఎ అనే వివాదాస్పద విషయాన్ని నిన్నటిదినం అమలు చేశారు. ఎలక్ట్రోల్ బండ్స్ వివరాలను పక్కదోవ పెట్టించేందుకు, మతాలను రెచ్చగొట్టికి సిఎఎని బిజెపి ప్రభుత్వం అమలు పరిచింది అనే డాక్టర్ సరైన తీవ్ర స్థాయిలో మండిపడ్డాడు. ఎన్‌డిఎ కూటమి అంటే భారత రాజ్యాంగానికి వ్యతిరేక కూటమి అని పేర్కొన్నారు.



# సెంట్రలైజ్డ్ కంట్రోల్ రూములో అన్ని ఏర్పాట్లు చేపట్టాలి


మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్


హాజరైన అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, మార్చి 12 ప్రభాతవార్త**

ఎన్నికల నేపథ్యంలో కలెక్టరేట్‌లో ఏర్పాటు చేస్తున్న సెంట్రలైజ్డ్ కంట్రోల్ రూములో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ హాల్‌లో సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికల నేపథ్యంలో కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ హాల్‌లో సెంట్రలైజ్డ్ కంట్రోల్ రూము ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో ఐదు కంట్రోల్ రూములు వున్నాయని అందులో ఫీల్డ్ మేనేజ్‌మెంట్ యూనిట్, ఎంసిసి యూనిట్, కంప్లైంట్ రిసిట్ యూనిట్, ఎక్స్పెండేచర్ మానిటరింగ్ యూనిట్, ఎన్ఫోర్స్మెంట్ యూనిట్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందు కోసం ఏర్పాట్లు చేపట్టామన్నారు. ఆయా యూనిట్ల అధికారులు ఎవరెవరు ఏం చేయాలి అనే దానిపై అవగాహన ఉండాలని, ఆయా యూనిట్లలో వచ్చే ఫిర్యాదులు, ఇతర అంశాలకు సంబంధించి రిపోర్టులను ఎప్పటికప్పుడు అందించాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వాహనాల అనుమతి, సమావేశాలకు అనుమతులు, ఇతర అనుమతులు ఎలా అందించాల్సి వుంటుందో అధికారులు అవగాహన కలిగి వుండాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్ నిదియాదేవి, డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, హ్యాండ్లూమ్స్ ఎడి అప్పాజీ, ఏపిజిఎల్ఐ డిడి భాస్కర్, ఫిషరీస్ డిడి కృష్ణనాయక్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 'స్టాండింగ్'-'బడ్జెట్'-'కౌన్సిల్' సమావేశాలపై

# ఎందుకు నిర్లక్ష్యం..!

-'కోడ్' కూత వేస్తే..ఎన్నికల అధికారి అనుమతి తప్పనిసరి.!!

-వృథాగా కాలం వెళ్లబుచ్చుతున్న పాలక, అధికార యంత్రాంగం..?




**అనంతపురం, మార్చి12 ప్రభాతవార్త**

నగరపాలక సంస్థలో స్టాండింగ్ కమిటి, బడ్జెట్ సమావేశం, కౌన్సిల్ సమావేశం నిర్వహించడంలో పాలక, అధికారయంత్రాంగా తీవ్ర నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తుండడం వెనుక ఆంతర్యమేమిటన్నది అంతుచిక్కని విషయం. ఎన్నికల కోడ్ అతి త్వరలో వెలువడుతుందన్న ప్రచారం సర్వత్రా కోడికూతై కూస్తున్న విషయం తెలిసిందే. అయితే 2024-25కు సంబంధించి కీలకమైన వార్షిక బడ్జెట్ సమావేశం నిర్వహించాల్సిన అవసరం వుంది. అయితే ఈ బడ్జెట్‌ను ముందుగా స్టాండింగ్ కమిటీలో ఆమోదముద్ర వేసిన అనంతరం కౌన్సిల్ సమావేశంలో ఆమోద ముద్ర వేయాల్సింటుంది. అయితే ఈ సమావేశాలు నిర్వహించకుండా తీవ్ర నిర్లక్ష్య ధోరణిలో పాలకవర్గం వ్యవహరించడం వెనుక ఆంతర్యమేమిటన్నది ప్రశ్నార్థకంగా మారింది. అనూహ్యంగా ఎన్నికల కోడ్ వస్తే మళ్లీ ఎన్నికల అధికారి అనుమతి తీసుకుని సమావేశాలు నిర్వహించాల్సిన అవసరం వుంటుంది. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత పాకవర్గం, అధికారయంత్రాంగం ఎన్నికలపై దృష్టి సారించడం ఆనవాయితీ. ఈ విషయం పాలకులకు, అధికారులకు తెలిసిన విషయమే. ముందుగా ఈ సమావేశాలు నిర్వహిస్తే ఏమైనా రాజకీయ విబేధాలు తలెత్తుతాయా.. అన్న అనుమానం సర్వత్రా వ్యక్తమౌతోంది. కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తే పాలకవర్గంలోనే రెండు, మూడు వర్గాలుగా విడిపోయి సమస్యలు, ఇతరత్రా వాటిని లేవనెత్తితే ప్రభుత్వ పరువు బజారుకు ఈడ్చినట్లైతే, ప్రతిపక్షాల విమర్శలకు తావిచ్చినట్లు వుంటుందన్న భావనతో జాప్యం చేస్తున్నారన్న ప్రచారం సాగుతోంది. ఎన్నికల్ కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత ఎన్నికల అధికారి అనుమతి తీసుకుని నిర్వహిస్తే అపుడు ఎలాంటి వివాదస్పదాలకు తావుండదని, కేవలం తూతూ మంత్రంగా సమావేశాలు ముగించుకోవచ్చన్న భావనతోనే జాప్యం చేస్తున్నారన్న భావన సర్వత్రా వ్యక్తమౌతోంది. ఏది ఏమైనప్పటికీ వృథాగా కాలం వెళ్లబుచ్చుతున్న పాలక, అధికారయంత్రాంగం నిర్లక్ష్యం విడనాడి ఎన్నికల కోడ్ రాకముందే సమావేశాలు నిర్వహించి, బడ్జెట్‌తో పాటు ప్రజా సమస్యలు చర్చించాల్సిన అవసరం ఎంతైనా వుందని చెప్పవచ్చు.

# ప్రకాష్‌రెడ్డీ పార్టీ నుంచి వలసలు ఆపుకో

- ఆ తర్వాత నాపై విమర్శలు చేయ్
- ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి మాజీ మంత్రి పరిటాల సునీత సూచన
- పాలచెర్లలో 10 కుటుంబాల వారు తెదేపాలో చేరిక


పార్టీలో చేరిన వారితో మాజీ మంత్రి పరిటాల సునీత



**రాప్తాడు, మార్చి 12 ప్రభాతవార్త**

నిత్యం పరిటాల కుటుంబంపై విమర్శలు చేసే నువ్వు ముందు నీ పార్టీ నుంచి వలసలు ఆపుకోవాలని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి మాజీ మంత్రి పరిటాల సునీత సూచించారు. రాప్తాడు మండలం పాలచర్ల గ్రామంలో వైసిపికి దెబ్బ పడింది. ఆ గ్రామానికి చెందిన 10 కుటుంబాల వారు వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతపురంలోని మాజీ మంత్రి పరిటాల సునీత నివాసంలో ఈ చేరికలు జరిగాయి. నాయకులందరికీ సునీత కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. గత కొన్నేళ్లుగా వైసీపీలో ఉన్నప్పటికీ తమకు ఎలాంటి ప్రాధాన్యత లేదని అందుకే తాము పార్టీలో చేరినట్లు వారు స్పష్టం చేశారు.

పరిటాల సునీతతోనే రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని వారు అన్నారు. మరోవైపు సునీత మాట్లాడుతూ.. ఎన్నికలు దగ్గర పడే కొద్దీ వైసీపీ నుంచి టిడిపిలోకి వలసలు పెరుగుతున్నాయని ముఖ్యంగా ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సోదరుల తీరుతో ఆ పార్టీలో ఎవరు ఉండలేకపోతున్నారని అన్నారు. ఇన్ని రోజులు భయంతో అక్కడ ఉన్నారు తప్ప ఆ పార్టీపై అభిమానం కాదన్నారు. రానున్న రోజుల్లో ఈ వలసలు మరింత కొనసాగుతాయని స్పష్టం చేశారు. ప్రకాష్‌రెడ్డి ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించి మీ పార్టీ సభ్యులను కాపాడుకోవాలని హితవు పలికారు. పార్టీలోకి చేరిన పాలచర్ల గ్రామానికి చెందిన 10 కుటుంబాల వైకాపా నాయకులు బొంత ప్రభాకర్‌రెడ్డి బొంత వినోద్‌కుమార్‌రెడ్డి, చిట్ర నాగేంద్ర, గుజ్జల రాజశేఖర్, చిట్ర ఓంకుమార్, చిట్ర రమాదేవి, కంసల లక్ష్మీదేవి, పూజారి యోగానంద, కుమ్మర కృష్ణమ్మ, కుమ్మర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల వద్ద మౌళిక వసతులు కల్పించాలి - జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

**హిందూపురం, మార్చి 12 ప్రభాతవార్త**

హిందూపురం నియోజక వర్గం పరిధిలో మనేసముద్రం లోని మండల పరి షత్ ఉన్నత పాఠ శాల 1/157 పోలింగ్ కేంద్రాన్ని, కొట్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 17,18 పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి మౌళిక వసతులపై ఆరా తీశారు. ఓటర్లకు, ఎన్నికల సిబ్బందికి కావాల్సిన మౌళిక సదుపాయాల కల్పనకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్‌రెడ్డి, తహశీల్దార్ శివప్రసాద్‌రెడ్డి, బిఎల్ఒలు శ్రీరామప్ప, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యా యులు జయమ్మ, శోభ, హిందూపురం డిఎస్‌పి కంజక్షన్, తదితరులు పాల్గొన్నారు.


పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

02ATP27_02ATP27.qxd 12-03-2024 PM 10:18 Page 1



## ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

హిందూపురం టౌన్, మార్చి 12 ప్రభాతవార్త


వైఎస్ఆర్‌కు నివాళులు అర్పిస్తున్న నాయకులు

వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం హిందూపురం ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ ముఖ్యనేత గుడ్డంపల్లి వేణు రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ప్రైవేటు బస్టాండ్ ఆవరణలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తదుపరి అన్నదానం చేశారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించారు.


అన్నదానంన చేస్తున్న నాయకులు వేణురెడ్డి

వైఎస్ఆర్ అమర్ రహే, జై జగన్ అంటూ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కేట్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌గని, మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, మార్కెట్‌యార్డుచైర్‌పర్సన్ ఆర్‌కె ఫిర్దోష్‌ఖలీల్, పట్టణ కన్వీనర్ మన్సూర్‌ఖాన్, మండల కన్వీనర్ రాము, మున్సిపల్‌కౌన్సిలర్లు, నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి జెడ్‌పిటీసి ప్రభావతి

బ్రహ్మసముద్రం మార్చి 12 ప్రభాతవార్త,


మహిళాదినోత్సవం కార్యక్రమం దృశ్యం

మండల కేంద్రంలోని యస్‌సి కాలనీలో మహిళా దినోత్సవంను అర్‌డీటి సంస్థ అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జడ్‌పిటీసి ప్రభావతి పాల్గోని మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడంతోపాటు విద్యారంగంలో ఉన్నత విధ్యను అభ్యసించి మహిళలు పురుషులతో సమానంగా విద్యా, రాజకీయం వంటి ప్రతిదానిలో మహిళలు ముందుండి నడిచేలా ప్రతిఒక్కరు మహిళలకు ప్రోత్సాహం అందించాలని అన్నారు. అర్‌డీటి ఏటియల్ తదితరలు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి అర్‌డీటి సంస్థ అన్నివిదాలా ప్రోత్సాహం అందిస్తుందని అన్నారు. అనంతరం మహిళలు ర్యాలీ నిర్వహించి మహిళలకు సమాజంలో గౌరవించాలని సృష్టికిమూలమైన మహిళలను సమాజంలో గౌరవించాలని ర్యాలీ నిర్వహించాలని నినాదాలు చేశారు.

## పడమటి కోడిపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష 2

బ్రహ్మసముద్రం మార్చి 12 ప్రభాతవార్త,


జగనన్న ఆరోగ్య సురక్ష 2 కార్యక్రమం దృశ్యం

మండలంలోని పడమటి కోడిపల్లి పంచాయితీలో జగనన్న అరోగ్య సురక్ష 2 కార్యక్రమం పంఛాయితీ కార్యదర్శి రవి అధ్యక్షతన నిర్వహిచారు. ఈ కార్యక్రమంలో ఏఓ నందకిశోర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఉన్నఊరిలోనే వైద్యం అందించాలన్న ఉద్దేశంలో జగనన్న అరోగ్య సురక్ష కార్యక్రమంను ప్రజలు సద్దినియోగం చేసుకొవాలని అన్నారు. అనంతరం డాక్టర్‌లు ప్రజలకు బీపి, షుగర్ మెదలగు వ్యాదులకు ప్రజలకు మందులుఅందించారు. ఈకార్యక్రమంలో హెల్త్‌సిబ్బంది పాల్గొన్నారు.

## బోరుగౌడ పార్థివదేహానికి నివాళులు అర్పిస్తున్న అమిలినేని యశ్వంత్

బ్రహ్మసముద్రం మార్చి 12 ప్రభాతవార్త,


మృతునికి నివాళులు అర్పిస్తున్న యశ్వంత్

మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తెదేపా నాయకుడు బోరుగౌడ అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలుసుకొన్న కళ్యాణదుర్గం తెదేపా ఎంయల్ఎ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు కుమారుడు అమిలినేని యశ్వంత్ బోరుగౌడ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు మృతుని కుటుంభంకు రూ 30వేలు సాయం అందించారు. గౌడ కుటుంభంకు తెలుగుదేశంపార్టీ ఎల్లప్పుడు అండగావుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వినర్ శ్రీరాములు, దండు సత్యనారాయణ. రాయల మంజునాథ, సందీప్, సుబాన్. వన్నూరుస్వామి తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్‌అర్‌సీపి 14వ ఆవిర్భావదినోత్సవం

బ్రహ్మసముద్రం మార్చి 12 ప్రభాతవార్త,


వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలవేస్తున్న నాయకులు

వైయస్‌అర్‌సీపి పార్టీ అవిర్భవించి 13సంవత్సరాలు పూర్తిచేసుకొని 14వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా మండల కన్వినర్ బసవరాజు, ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి అధ్వర్యంలో మండల కేంద్రంలో వైయస్ విగ్రహానికి పూలమాలవేసి కేక్‌కట్‌చేసి సంభరాలు జరుపుకొన్నారు. వైసీపి ప్రభుత్వం 2024 ఎన్నికల్లో ఘనవిజయం సాదించి వచ్చే సంవత్సరం అవిర్భావదినోత్సవం అదికారంలోనే జరుపుకొంటామని దీమావ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌పూజ, ఎంపిటీసి నాగలక్ష్మీ, రైతుసంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, గంగాధరప్ప, పాలబండ్ల చంద్రశేఖర్, లోకేష్, శెట్టిగారి మంజునాథ, తిమ్మారెడ్డి, దేవిపుత్రా, అంజినేయులు, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడే మహిళా సంఘాల ప్రత్యేక సమావేశం

అగళి, మార్చి 12 ప్రభాతవార్త

మహిళ సంఘాలకు సంబంధించిన చేయూత, ఆసరా కార్యక్రమాలపై బుధవారం రెండు గంటల సమయంలో ఎంపిడిఓ కార్యాలయం వద్ద ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు టిసి నాగరాజు, ఏపిఎం సురేష్ తెలిపారు. ఆసరా కార్యక్రమం సంఘంలో మహిళలు తీసుకున్న వడ్డీ మాఫీ గురించి, చేయూత 45 సంవత్సరాలు పైబడిన మహిళలకు 18750 రూపాయలు ఖాతాల్లోకి జమా చేయడం గురించి దాని ప్రాధాన్యతను వివరిస్తారు. ఇప్పటికే ఈ రెండు కార్యక్రమాలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి ప్రారంభించారు.

## ఘనంగా వైసిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కంబదూరు, మార్చి 12, ప్రభాతవార్త:


కేక్ కట్ చేస్తున్న దృశ్యం

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం కంబదూరు మండల కేంద్రంలోని దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి స్థానిక వైఎస్ఆర్ సిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపారని పేర్కొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 13వ సంవత్సరాన్ని పూర్తి చేసుకోని 14వ వసంతంలోకి అడుగుపెట్టిన శుభ సందర్భంగా వైకాపా నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## హాకీ సీనియర్ ఉమెన్స్‌కు ఎంపికైన క్రీడాకారిని

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 12 ప్రభాతవార్త


ఎంపికైన విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్ 14వ హాకీ సీనియర్ ఉమెన్స్ (అండర్ -19) ఇంటర్ డిస్ట్రిక్ టోర్నమెంట్ ప్రకాశం జిల్లా వైనంపాడంలో జరిగిన పోటీల్లో అనంతపురం జిల్లా మూడవ స్థానం దక్కించుకున్నారు. అందులో ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన వై.వైష్ణవి (బీకాం తృతీయ సంవత్సరం), బి.అఖిల (బీకాం ద్వితీయ సంవత్సరం) విద్యార్థినిలు జిల్లా జట్టులో కీలకమైన క్రీడాకారిణిలు, ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.జయరామరెడ్డి, విద్యార్థులను, కళాశాల పిడి జయరామప్పను అభినందించారు. ఈసందర్భంగా మరిన్ని పథకాలను కళాశాలకు తీసుకురావాలని, మీరు జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ అధికారి డాక్టర్ కె.శ్రీధర్, తెలుగు అధ్యాపకులు డాక్టర్ జోత్స్నా, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల చెంతకు అమిలినేని కుమారుడు

### - ప్రజాధరణలో ముందుకెళ్తా అంటూ వార్డులలో పర్యటించిన అమిలినేని యశ్వంత్‌చౌదరి

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 12 ప్రభాతవార్త


ప్రజలతో మాట్లాడుతున్న అమిలినేని సురేంద్రబాబు కుమారుడు

కళ్యాణదుర్గంలో స్థానిక మారెంపల్లి కాలనీలో టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు కుమారడు అమిలినేని యశ్వంత్ మార్నింగ్ వాక్ పేరుతో కాలనీలో పర్యటించారు. కాలనీలో నెలకొన్న సమస్యలపై పలువురు ఆయనకు తెలియజేశారు. కాలనీ డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తానంటూ హామీఇచ్చారు. వీదిలైట్లుకూడా రాత్రిపూట నడవడానికి ఇబ్బందులు అని మహిళలు తెలపడంతో మాకు మద్దతు ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాం గతంలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు వేసిన రోడ్లు తప్ప ఎక్కడకూడా రోడ్లు వేయలేదు కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తాం త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చూస్తాం అని తెలిపారు. కాలనీలో ఉన్న ఓ హోటల్‌లో సామాన్యుడిలాగా టిఫెన్ చేసి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు టిడిపి నాయకులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ వెళ్లిప్రచారం చేసిన వైకాపా మహిళా నేతలు

బెలుగుప్ప, మార్చి 12 ప్రభాతవార్త


ఇంటింటికీ వెళ్లిప్రచారం చేస్తున్న వైకాపా మహిళా నేతలు

మండల కేంద్రంలో సార్వత్రిక ఎన్నికల్లో ఇంటింటికీ వెళ్లి ఉరవకొండ మాజీ ఎంపిపి చంద్రమ్మ, కూడేరు జడ్పిటిసి నిర్మల, ఉరవకొండ జడ్పిటిసి పార్వతమ్మ, బెలుగుప్ప జడ్పిటిసి మమతల ఆధ్వర్యంలోప్రతి ఇంటికీ వెళ్లి ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని తెలియజేశారు. అందులో భాగంగా నిర్మలమ్మ మాట్లాడుతూ.. జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రినిచేస్తే వాలెంటీర్లద్వారా సంక్షేమ పథకాల లబ్ది అందజేస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో మహిళా ఉపాధ్యక్షురాలు ఉమారాణి, పద్మావతి, సరస్వతమ్మ, వెంకటమ్మ, ఎంపిటిసి శకుంతలా బాయి, సర్పంచు సాలేబాయి, ఎంపిటిసి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ సిపి ఆవిర్భావ దినోత్సవం

బెలుగుప్ప, మార్చి 12 ప్రభాతవార్త


వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మండల అధ్యక్షులు చిన్న మచ్చన్న

మండల కేంద్రంలోని బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ సిపి ఆవిర్భావ దినోత్సవాన్ని వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్ఆర్ సిపి జెండాను ఎగురవేసి మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 13 సంవత్సరాలు మ ఉగించుకుని 14 సంవత్సరంలోకి అడుగు పెట్టడం ఎంతో శుభ సూచకమని రాబోయే రోజుల్లో వైఎస్ఆర్‌సిపిని రెండు శతాబ్దాల కాలం పాటు ఉండాలని మండల ఎంపిపి పెద్దన్న తెలిపారు. అనంతరం మండల అధ్యక్షులు మాట్లాడుతూ.. పార్టీ జెండా వల్ల మండలంలో ఉన్న పార్టీ జెండాలను ఎగురవేశారని ఎన్నో సంక్షేమ పథకాలు అందజేశారన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని అందరినీ కోరారు. ఈ కార్యక్రమంలో మండల సింగిల్ విండో ప్రెసిడెంట్‌లు శివలింగప్ప, ఆవులన్న సింగిల్ విండో ప్రెసిడెంట్ శ్రీనివాసులు, మాజీ సర్పంచు తిమ్మప్ప, కరుణాకర్, నాగన్న అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాత పెన్షన్ అమలును ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చండి.. యూటిఎఫ్

డి.హీరేహాళ్, మార్చి 12 ప్రభాతవార్త:


పుస్తకాలను విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు...

మండల కేంద్రంలోని ఎంఆర్‌సి ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూటిఎఫ్) మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మన ఓటు మన భవిష్యత్తు పుస్తకాలను విడుదల ఉపాధ్యాయులు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సీనియర్ పాఠశాల సహాయకుడు నాగరాజు చేతుల మీదుగా పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఆర్.మోహన్‌బాబు, జి.రామాంజినేయులు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల హామీలో భాగంగా వారంలోపు సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చారని, ఐదు సంవత్సరాల తన పరిపాలన కాలంలో ఇచ్చిన మాట నిలబెట్టుకోలేక పోయారన్నారు. మాట నిలబెట్టుకోలేని ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోతాడని, ఉద్యోగ ఉపాధ్యాయులను మోసం చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో పాత పెన్షన్ విధానం అమలు చేసే వారికే ఉద్యోగులు ఓట్లు వేస్తారని, కాంట్రాక్టు ఔట్సోరింగ్ ఉద్యోగులకు కూడా పెన్షన్ గ్రాట్యూటి ఇవ్వాలని పెన్షన్ బిక్ష కాదు ఉద్యోగి హక్కుఅని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓపిఎస్ విధానానికి మద్దతు తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ సిపిఎస్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి కూన గంగాధర మాట్లాడుతూ పెన్షన్ బిక్షకాదు ఉద్యోగి హక్కు, పాత పెన్షన్ విధానం అమలు చేసి ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల సీనియర్ పాఠశాల సహాయకులు నాగరాజు, యూటిఎఫ్ మండల గౌరవఅధ్యక్షులు టి.హనుమంతప్ప, మండల సహాధ్యక్షులు రామచంద్రప్ప, వెంకోబ్రావ్, లోకాభిరం, శ్రీనాథ్, కాశినాథస్వామి, హరి, సిపిఎస్ ఉద్యోగులు సంఘం నాయకులు జి.ఎస్.హనుమంతప్ప, అయ్యన్న, బసవరాజు, ఇరాలప్ప, ఉపాధ్యాయులు రమేష్, నాగరాజు, ఉరుకుందప్ప, నాగలింగయ్య, జయశ్రీ, విజయమ్మ, భార్గవి, కేదారేశ్వరీ, గాయత్రి, నాగవేని, రామలక్ష్మి, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

డి.హీరేహాళ్, మార్చి 12 ప్రభాతవార్త:


వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తున్న వైకాపా శ్రేణులు..

వైకాపా శ్రేణులు ఆపార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలో ఆ పార్టీ మండల కన్వీనర్ వన్నూరుస్వామి ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైయస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వైయస్ఆర్ విగ్రహం ఆవరణలో కేక్‌కట్‌చేసి వైకాపా 14వ ఆవిర్భావ దినోత్స సంబరాలను వైభవంగా జరుపుకున్నారు. ఈ నేపథ్యంలో మండల కన్వీనర్ తో పాటు మార్కెట్‌యార్డు ఛైర్మెన్ బోజరాజునాయక్, మైనార్టీ నాయకుడు రహంతుల్లా, సీనియర్ నాయకులు సింగాడి జగదీష్, మురళిమోహన్‌రెడ్డి, సర్పంచులు సుదర్శన్‌రెడ్డి, మల్లికార్జున, శ్రీనివాసులు రెడ్డిలు మాట్లాడుతూ వైకాపా 13వసంతాలు పూర్తి చేసుకుని 14వ వసంతంలోకి అడుగు పెట్టిందన్నారు. ఈ 14సంవత్సరాల కాలంలో వైకాపా ఎన్నో పెను సవాళ్లను, ఒడిదొడుకులను ఎదుర్కొంటూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అధ్యక్షతన ఎన్నో అద్భుతాలను సృష్టించిన పార్టీ వైకాపా అని వారు ఈ సందర్భంగా కొనియాడారు. వైకాపా సీఎం జగనన్న అధ్యక్షతన ప్రజాబలంతో అత్యధిక మెజార్టీ సాధించి అధికారిన్ని చేపట్టి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలులో సమన్వయం పాటించడం జరిగిందని వారు ఈ సందర్భంగా తెలిపారు. వైకాపా అధినాయకుడు ప్రతిపక్ష నేతగా పాదయాత్ర సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, రైతులకు తదితర వర్గాలకు ఇచ్చిన హామీలన్నింటిని ఈ ఐదేళ్ల పాలనలో నవరత్నాలతో సంక్షేమ పథకాలు అమలు చేసి అర్హులకు అందించడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఎన్నికల మేనిపెస్టోలోని అన్ని హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ ప్రజా రంజకపాలన సాగిస్తున్న సీఎం జగనన్నకు ఎవరూ సాటిలేరని వైకాపా శ్రేణులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ శ్రేణులు మండల బిసిసెల్ అధ్యక్షుడు పులకుర్తి చంద్రశేఖర్, విద్యాకమిటి ఛైర్మెన్ తొండే వెంకటేశులు, యాదవ సంఘం అధ్యక్షులు సురేష్‌యాదవ్, ప్రహల్లాద, సింగాడి మంజునాథ, నల్లబండ్ల వంద్రప్ప, జిల్లా మైనార్టీ కార్యదర్శి ఖాసీం పీర, ఎర్రిస్వామి, శివనాయక్ తదదితరులు పాల్గొన్నారు.

## ఉచిత రిజిస్ట్రేషన్ దరఖాస్తును సద్వినియోగం చేసుకోండి...

డి.హీరేహాళ్, మార్చి 12 ప్రభాతవార్త:

ప్రైవేటు విద్య సంస్థలలో ఉచిత విద్య(25శాతం)కోసం 1క్లాస్ నుండి విద్యను ఉచితంగా అభ్యసించుటకు ఆన్లైన్లో నమదు కోసం ఎంఆర్‌సి సిబ్బంది ఉచితంగా రిజిస్ట్రేషన్ దరఖాస్తులు చేస్తోందని ఎంఈఓ లక్ష్మణ్ణ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తులకు వచ్చే వారు విద్యార్థి మరియు తల్లిదండ్రుల ఆధార్, రేషన్ కార్డు, స్టూడెంట్ డేట్‌ఆఫ్ బర్త్ సర్టిఫికేట్, క్యాస్ట్ సర్టిఫికేట్, ఇన్కమ్ సర్టిఫికేట్లు తీసుకురావాలన్నారు. కావున విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## ఒక్కసారి ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తాం - మెట్టు విశ్వనాథ్‌రెడ్డి

కణేకల్లు, మార్చి 12 ప్రభాతవార్త:


ప్రచారం నిర్వహిస్తున్న మెట్టు విశ్వనాథ్‌రెడ్డి....

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలు అందించిందని మరొక్కసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి మరియు రాయదుర్గం శాసన సభ్యులుగా మెట్టు గోవిందరెడ్డిని ఆశీర్వదించాలని మెట్టు తనయుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి ప్రజలను అభ్యర్థించారు. కణేకల్లు మండల పరిధిలోని సొల్లాపురం గ్రామంలో మంగళవారం ఇంటింటికి మెట్టు కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేసి మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ఇంటి ఇంటింటికి మెట్టు కార్యక్రమంతో ప్రతి ఇల్లు తిరుగుతూ అప్యాయంగా పలకరిస్తూ ప్రభుత్వ పథకాలు అందాయా లేదా అని ఆరా తీశారు. సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం కోసం మీరంతా ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ మహేశ్వరి, బాస్కర్‌రెడ్డి, టౌన్ కన్వీనర్ కేశవరెడ్డి, రూరల్ బ్యాంక్ అధ్యక్షులు తిమ్మప్పచౌదరి, వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించిన ధనార్జున...

రాయదుర్గం, మార్చి 12 ప్రభాతవార్త:


అవగాహన కల్పిస్తున్న పొరాళ్ల ధనార్జున....

పట్టణంలోని 28వ వార్డులలో తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలపై మాజీ కౌన్సిలర్, బూత్ కమిటి మెంబర్ పొరాళ్ల ధనార్జున మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని, అలాగే రాయదుర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కాలవ శ్రీనివాసులను గెలిపించాలని, సైకిల్ గుర్తుకు ఓటువేయాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. అనంతరం వార్డులో బూత్ నెంబర్ 2016లో సూపర్‌సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి రిజిస్ట్రేషన్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిఎల్‌ఏ షాకిర్, జావిత్, పొరాళ్ల గోవర్ధనతో పాటు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుంతలో పడ్డారో గోవిందా... అనే వార్తకు స్పందించిన అధికారులు...

కణేకల్లు, మార్చి 12 ప్రభాతవార్త:


గుంతను మూసివేసిన అధికారులు..

కణేకల్లు మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర పంచాయితీ త్రాగునీరు కొళాయి వాళ్ల గుంత ప్రమాదకరంగా ఉందని, గుంతలో పడి చాలా మంది కాళ్లు, చేతులు విరిగిపోయాయిఅని చాలా ప్రమాదకరంగా ఉందని గుంతలో పడ్డారో గోవిందా అనే వార్తను ఆదివారం వార్తదినపత్రికలో ప్రచురితం కావడంతో ఈ వార్తకు స్పందించిన పంచాయితీ అధికారులు మంగళవారం మట్టితో గుంతని కప్పేశారు. దీనివలన ప్రమాదాలు జరుగకుండా అధికారులు నివారించారు. ఈ సందర్భంగా ప్రయాణికులు, పాదాచారులు మాట్లాడుతూ వార్త దినపత్రికలో వచ్చిన వార్తకు వెంటనే అధికారులు స్పందించి గుంతను మూసివేయడం సంతోషంగా ఉందన్నారు. వార్త దినపత్రిక ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రచురిస్తూ ఆ సమస్యల పరిష్కారానికి కృషిచేసిందని వార్తదినపత్రికకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## పురుషులతో పాటు అన్ని రంగాల్లో మహిళలు ముందుకు సాగాలి....

బొమ్మనహాళ్, మార్చి 12 ప్రభాతవార్త:


సమావేశంలో మాట్లాడుతున్న ఏసీ గంగాధర్

పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో మహిళలు ముందుకు సాగాలని ఎంపిడిఓ విజయమ్మలు, ఏసీ గంగాధరలు పేర్కొన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బొమ్మనహాళ్ మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అభివృద్ధి వైపు నడవాలని, మహిళలు ఒక వైపు కుటుంబం మరో వైపు ఉద్యోగ బాధ్యతలను కూడా సమర్థవంతంగా నిర్వహిస్తుండాలన్నారు. పురుషులకు దీటుగా మహిళలు రాణించాలని సూచించారు. గ్రామాల్లో బాల్య వివాహాలు ప్రోత్సహించకూడదని, పిల్లలను చదివించి బాధ్యతలను తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలలో ఏపిఎం సురేఖ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ఆర్‌సిపిఆవిర్భావ దినోత్సవం

రాయదుర్గం, మార్చి 12 ప్రభాతవార్త:


కేక్‌కట్‌చేసి పార్టీ ఆవిర్భాదినోత్సవాన్ని జరుపుకుంటున్న నాయకులు...

పట్టణంలోని వైయస్ఆర్ విగ్రమం వద్ద వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం దివంగత ముఖ్యమంత్రి వైయస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పాలబిషేకం చేసి, పూమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప ఆధ్వర్యంలో వైయస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద కేక్‌కట్‌చేసి మిఠాయిలు పంచిపెట్టుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి పార్టీని స్థాపించి 13వసంతాలు పూర్తి చేసుకుని 14వ వసంతంలోకి అడుగుపెట్టిన శుభ సందర్భంగా దివంగత నేత పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన రోజు నుండి ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పాలన సాగిస్తూ పార్టీని 13సంవత్సరాలు నడిపి నేడు 14వ సంవత్సరంలోకి విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్లు వలీబాషా, శ్రీనివాస్‌యాదవ్, నాయకులు హొన్నే మల్లికార్జున, మాధవరెడ్డి, దివార్‌బాషా, శ్రీనివాసులు, మంజు, డిష్ గోవిందు, పొరాళ్ల శివ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఆవులదట్ల, చదం గ్రామాల నుండి 47కుటుంబాలు టిడిపిలో చేరిక ...

రాయదుర్గం రూరల్, మార్చి 12 ప్రభాతవార్త:


పార్టీలో చేరుతున్న వారికి కండువా వేస్తున్న మాజీ మంత్రి కాలవ

మండల పరిధిలోని ఆవులదట్ల గ్రామానికి చెందిన డాక్టర్ రామస్వామి, బిపిటి కిష్టప్ప, శివారెడ్డితో పాటు 11కుటుంబాలు వైసీపీని వీడి మంగళవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. అలాగే మండలంలోని చదం గ్రామానికి చెందిన ఆనంద్‌రెడ్డి, ఆనంద్, కొలారప్పతో పాటు 36కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరారు. ఈ రెండు గ్రామాల నుండి మొత్తం 47కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరకగా వారికి మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరూ తెలుగుదేశం పార్టీకి కష్టపడి పచేసి పార్టీని అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుల్లా పనిచేయాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎంఆర్‌ఎఫ్ హనుమంతు, కాటా వెంకటేశులు, ఆవులదట్ల సర్పంచ్ వన్నూరుస్వామి, బట్టి తిప్పేస్వామి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

03ATP12_03ATP12.qxd 12-03-2024 PM 11:19 Page 1



# ఉన్నత విద్యలో అనేక మార్పులు తీసుకువస్తాం

## - రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కమిషనర్ పోలా భాస్కర్

అనంతపురం న్యూటౌన్, మార్చి 12 ప్రభాతవార్త

అందరికీ ఉపాధి అందించాలనే సంకల్పంతో ఉన్నత విద్యలో అనేక మార్పులు తీసుకొస్తున్నామని రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కమిషనర్ పోలా భాస్కర్ తెలిపారు. మంగళవారం నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల లో జరిగిన రెండవ గ్రాడ్యుయేషన్ దినోత్సవానికి రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కమిషనర్ పోలా భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. ఉన్నత విద్యచదివిన ప్రతి విద్యార్థికి ఒక చేతిలో డిగ్రీ, మరో చేతిలో ఉద్యోగ పత్రం అనే నినాదంతో కళాశాల విద్యాశాఖ ముందుకెళ్తోందన్నారు. మారుతున్న సమాజంలో సాంకేతిక అవసరం ఎంతైనా ఉందన్నారు. రోజురోజుకు పెరుగుతున్న సాంకేతికత ఎందరికో ఉపాధిని కల్పిస్తోందన్నారు. సాంకేతికలో వస్తున్న మార్పులను అధజగమించడం ద్వారా మెరుగైన ఉపాధిని పొందాలని విద్యార్థులకు సూచించారు. ప్రస్తుతం విద్యార్థిని తరగతి విద్యకే పరిమితం చేయకుండా పరిశ్రమలతో అనుసంధానం చేయడం ద్వారా వారికి మెరుగైన జీవనోపాధిని కల్పించాలనే ఉద్దేశ్యంతో ఉన్నత విద్యాశాఖ ముందుకెళ్తోందన్నారు. అధికారులు కూడా ఎప్పటికప్పుడు వస్తున్న మార్పులను అధికమించి, మెరుగైన బోధన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం అధ్యాపకులకు అనేక మార్గాలలో శిక్షణ కార్యక్రమాల ద్వారా అభివృద్ధి చేస్తామన్నారు. స్వీయ అవగాహన, స్వీయ నిర్వహణ, సామాజిక సంబంధాలు, సామాజిక నిర్వహణ అనేవి వ్యక్తి అభివృద్ధిలో ఎంతో కీలకమైన పాత్రను పోషిస్తాయన్నారు. శారీరక దృఢత్వమే కాకుండా మానసికంగా కూడా నిరంతరం హెచ్చరికగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. జీవితంలో ఎంత సాయికి ఎదిగినా విద్యను నేర్పిన అధ్యాపకులను, విద్యా సంస్థలను మరువకూడదని తెలిపారు. విద్యలో షార్ట్ కట్స్ పనికిరావని, సరైన ప్రయత్నంతోనే అనుకున్న లోఆ్యలు నెరవేరుతాయని, నిర్ధిష్టమైన గమ్యస్థానం చేరువ అవుతు ందన్నారు. మన వైఫల్యాలకు ఇతరులను నింధించకుండా, పరిష్కారం మార్గాలను అన్వేషజంచుకోవాలని సూచించా రు. ఎస్కే యూనివర్సిటీ విసి ఆచార్య హుస్సేన్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ.. ఎందరో మేధా వులను తయారు చేసిన విద్యా సంస్థ ఆర్ట్స్ కళాశాలలో విద్యా ర్థులు చదవుకోవడం ఎంతో అదృష్టం అని తెలిపారు. క్రమశిక్షణ, సరైన వైఖరి, కష్టపడే త్తవం ఎవ రినైనా ఉన్నత స్థాయికి తీసుకె ళ్తాయని తెలియజే శారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉపాధిని పొందడానికి ఎన్నో సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ఈకోవలో పోటీ ప్రపంచానికి అనుగుణంగా సాంకే తికతను మెరుగు పరుస్తూ ఉపాధి నైపుణ్యా లను పెంపొందించుకోవాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రతి విద్యార్థి తమ భవిష్యత్తుకు సరైన పునాదిని వేసుకోవాలని, తద్వారా సమాజంలో ఉన్నస్థా యికి చేరుకుని, తల్లిదం డ్రులకు, విద్యను బోధి ంచిన అధ్యాపకులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అలాగే సరైన మార్గంలో నడుస్తూ సమాజంలో అందరికీ ఆదర్శంగా నిలవాలని పిలుపు నిచ్చారు. ఆర్ట్స్ కళాశాల ప్రన్సిపాల్ దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు రోబో స్టూడెంట్స్‌గా అభివృద్ధి చెందాల్సిన సమయం ఆసన్నమైందని తెలి యజేశారు. అనంతరం 2022-23లో యూజీ, పిజీ కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు బంగారు పతకాలు, డిగ్రీ పత్రాలను కమిషనర్ పోలా భాస్కర్, విసి హుస్సేన్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఓ తులసి, ఆర్జెడి నాగలింగారెడ్డి, ఎస్కేయూనివర్సిటీ సీఓఈ కృష్ణానాయక్, చలపతి, చంద్రశేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




డిగ్రీ పత్రాలను అందజేస్తున్న ఉన్నత విద్యాశాఖ కమిషనర్ పోలా భాస్కర్

# దేశానికి ఆదర్శంగా సీఎం జగన్ సుపరిపాలన

## - రాజీవ్ కాలనీలో ఘనంగా వైఎస్ఆర్‌సిపి ఆవిర్భావ వేడుకలు

అనంతపురం సిటీ, మార్చి 12 ప్రభాతవార్త

దేశానికి ఆదర్శంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సుపరిపాలన నిలుస్తోందని జెసిఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీ నివాసరెడ్డి పేర్కొన్నారు. వైఎస్ఆర్‌సిపి 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని అర్బన్ నియోజకవర్గ పరిధిలోని రాజీవ్ కాలనీలో ఘనంగా నిర్వహజంచారు. రూరల్‌క్లస్టర్ కన్వీనర్ హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి జెండాను ఆవిష్కరించి దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. అధికార ప్రతిపక్ష పార్టీల కుమ్మక్కై కుట్ర రాజకీయాలు చేయడంతో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్ఆర్‌సిపిని ఏర్పాటు చేయాల్సి వచ్చిందన్నారు. ఒక్క ఎమ్మెల్యే స్థానంతో వైఎస్ఆర్‌సిపి ఆవిర్భవించినేడు 151 స్థానాలతో కొనసాగుతోందని, రానున్న ఎన్నికల్లో 175 స్థానాలు వైసీపీ కైవసం చేసుకునే స్థాయికి చేరుకుంటుందన్నారు. క్లస్టర్ కన్వీనర్ హుస్సేన్‌మాట్లాడుతూ.. వైకాపాలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అత్యధిక ప్రాధాన్యత నిస్తున్నారన్నారు. అర్హతప్రామాణజకంగా సంక్షేమ పథకాలను గుమ్మం ముందుకు అందిస్తున్న ఉఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి నగర అభివృద్ధికి కృషఙ చేస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి మరోమారు అండగానిలుద్దామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచు ఆశాబి, ఎంపిటిసి సంధ్య, వైసీపీ నేతలు అంజి, మల్లెల వేణుగోపాల్, రహీం, దౌలా, ఓబులేసు, సరగ నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న వైసీపీ నేతలు

# మత్స్యకారుకలు ప్రాధాన్యత కల్పిస్తున్న ఘనత సీఎం జగన్‌దే

## - బిసి రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో మత్స్యకారుల ఆత్మీయ సమావేశం

అనంతపురం సిటీ, మార్చి 12 ప్రభాతవార్త

రాష్ట్రంలో మత్స్యకారులకు ప్రాధాన్యత కల్పిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వె ంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని విద్యుత్ కళాభారతి కళ్యాణ మండపంలో మత్స్యకార సహకార సంఘం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన నగేష్‌కు ఆత్మీయ సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. వైకాపా బిసి సెల్ రీజనల్ కోఆర్డినేటర్ బిసి రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అనంతపురం, పెనుకొండ ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, శంకర్‌నారాయణ, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగతం విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిసి రమేష్‌గౌడ్ మాట్లాడుతూ.. విద్య, వైద్య రంగాల ప్రాధాన్యతకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అత్యదిక ప్రాధాన్యత నిస్తున్నారు. బడుగు బలమనీ వర్గాల అబ్యున్నతికి దేశంలో ఎక్కడా లేని విధంగా రాజకీయ పదవులలో ప్రాధాన్యత కల్పిస్తున్నారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే అనంత వె ంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం జగన్‌పాలనలో మత్స్యకారుల సొంతింటి కలను సాకారం చేశారని పేర్కొన్నారు. అనంతపురం పార్లమెంట్ సమన్వయ కర్త శంకర్‌నారాయణ మాట్లాడుతూ.. బిసిలు రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారంటే ఇది కేవలం ముఖ్యమంత్రి వల్లే అన్నారు. జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి బిసిలంతా బాసటగా నిలుద్దామని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు నగేష్, ఉపాధ్యక్షులు వెంకటనారాయణలు ఘనంగా సత్కరించారు. కార్యక్రమయంలో ఆ సంఘం డైరెక్టర్లు సూర్యనారాయణ, వెంకటేష్, రాజ్‌కుమార్, బాలకృష్ణ, సూరి, రామకృష్ణ, రాజేష్‌నాయక్, శీనానాయక్, గోవిందప్పల తోపాటు మహిళా విభాగం ఇజల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, బిసి నాయకులు ఆదినారాయణగౌడ్, లక్ష్మీనారాయణ, బికెఎస్ దూషి, జోగిరాజేంద్ర, జశ్వంత్ హేమకిరణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



గజమాలతో నేతలను సత్కరిస్తున్న బిసి నాయకులు

# వైసీపీ పాలనలో ప్రజలు సుభిక్షం

## - ఘనంగా వైసీసీ ఆవిర్భావ దినోత్సవం

పామిడి, మార్చి 12 ప్రభాతవార్త

వైసీపీ పాలనలో ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని ఆపార్టీ పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్, సీనియర్ నాయకులు పి.కొండాపురం సునీల్‌రెడ్డి, నీలూరు బెల్లాల రమణారెడ్డి పేర్కొన్నారు. వైసీపీ 14వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆపార్టీ కార్యాలయం నందు జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ఆవిర్భావం చారిత్రాత్మకం అని తండ్రి వైఎస్ఆర్ ఆశయాలను పునికిపుచ్చుకున్న జగన్మోహన్‌రెడ్డి పార్టీని స్థాపించి ప్రజల ఆదరణతో అధికారాన్ని చేపట్టి చరిత్రను సృష్టించారని తెలిపారు. గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించాలన్న ఉద్దేశ్యంతో ప్రతిష్టాత్మకంగా సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చిన ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉద్యోగాలను కల్పించి వాలంటరీల ద్వార అన్ని సేవలను అందుబాటులోకి తీసుకురావటం గర్వించదగ్గ విషయమన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుంద న్నారు. వైసీపీని బలోపేతం చే స్తూ ప్రభుత్వ పథకాలను ప్రజ లకు వివరిస్తూ రాబోవు ఎన్ని కల్లో పార్టీని గెలిపించి జగన్మో హన్‌రెడ్డిని మరోసారి ముఖ్య మంత్రిగా చేయటానికి సైనికుల్లా కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు ఆడ్వకేట్ దత్తు, అబూనాలెహా, బి.కే.అన్వర్, మునగల రంగనాయకులు, చీమల నాగేష్, శివారెడ్డి, మనోజ్, ప్రవీణ్‌కుమార్, సుకన్న, నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



వైసీపీ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

# వైశ్యుల అభివృద్ధి జగన్ నాయకత్వంలోనే సాధ్యమవుతోంది

## - వైసీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు కుప్పం ప్రసాద్

అనంతపురం సిటీ, మార్చి 12 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఆర్యవైశ్యుల అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వంలో మాత్రమే సాధ్యమవుతోందని వైసీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు కుప్పం ప్రసాద్ పేర్కొన్నారు. నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్ష హోదాలో సుదీర్ఘ పాదయాత్రలో జగన్ ఇచ్చిన హామీ మేరకు అమరజీవి పొట్టి శ్రీ రాములు జయంతి, వర్ధంతి కార్యక్రమాలు అధికారికంగా నిర్వహిస్తున్నార న్నారు. గతంలో చంద్రబాబునాయుడు రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని మార్చివేసి అమరజీవి పొట్టి శ్రీ రాములును అ గౌరవ పరిచారన్నారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నవంబర్ 1న రాష్ట్ర అవతరణ దినోత్సవం నిర్వహించేలా సీఎం జగన్ ప్రత్యేక చొరవ చూపారన్నారు. అదే విధంగా వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయాలు కోసం ప్రత్యేకంగా తమ పరిధిలోకి వచ్చేలా జీవో ఇచ్చిన ఘనతను సాధిం చారన్నారు. ఆర్యవైశ్యులు వ్యా పారాలు వృద్ధి చెందేలా నవర త్నాల్లో ప్రాధాన్యత కల్పి స్తు న్నారని, రానున్న ఎన్నికల్లో ఆర్యవైశ్యుల ంతా వైసీపీకి అండగానిలు స్తారని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయనను ఆర్యవైశ్యులు ఘనంగా సత్క రించారు. కార్యక్రంలో కార్పోరేటర్లు గూడూరు మల్లికా ర్జున, ఆర్యవైవశ్య సంఘం నేతలు పాలాక్షిరెడ్డి, సంపత్‌కుమార్, సతీష్, మత్స మధుసూధన్, మంజునాథ్, కృష్ణం రఘు, తదితరులు పాల్గొన్నారు.




విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కుప్పం ప్రసాద్

# వందేభారత్ రైలుతో ప్రయాణికులకు ఎంతో సౌకర్యం

## - మేయర్ మహమ్మద్ వసీం

అనంతపురం, మార్చి12 ప్రభాతవార్త

వందేభారత్ రైలుతో ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగా వుంటుందని నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. మంగళవారం ఆయనతో పాటు ఎమ్మెల్సీ మంగమ్మ, డిప్యూటి మేయర్లు వాసంతిసాహిత్య, కొగటం విజయ భాస్కర్‌రెడ్డి తదితరులు నగరంలోని రైల్వేస్టేషన్‌లో కలబురగి నుంచి బెంగుళూరుకు వెళ్లే వందేభారత్ రైలు కు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, అత్య ంత వేగంగా ప్రయాణించే విద్యుత్ రైలును భారత ప్రభుత్వం తయారు చేయడం ఎంతో అభినంద నీయమన్నారు. గతంలో సుదూర ప్రాంతాలమైన హైదరబాద్, బెంగుళూరు వంటి మహానగరాలకు అనంతపురం జిల్లా వా సులు ప్రయాణం చేయాలంటే అధిక సమయంతో పట్టేదని, ప్రస్తుతం ఈ అధునాతన రైల్లు తిప్పడం వల్ల త్వరితగతిన ఆ యా ప్రాంతాలకు తక్కువ సమయ ంలో చేరుకోవడానికి ఎంతో ఉప యోగంగా వుంటుందన్నారు. ఈ అ వకాశాన్ని జిల్లా ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమ ంలో స్టేషన్ మేనేజర్ అశోక్, రైల్వే అ ధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



జెండా ఊపి రైలును ప్రారంభిస్తున్న మేయర్, ఎమ్మెల్సీ, డిప్యూటి మేయర్లు

# వైఎస్సాఆర్‌సిపిలోనే దూదేకుల, నూర్ బాషాలకు అధిక ప్రాధాన్యత

## దూదేకుల నూర్ భాషా కార్పొరేషన్ చైర్మన్ రసూల్,జిల్లా అధ్యక్షులు నబిరసూల్

అనంతపురం రూరల్,మార్చి12 ప్రభాతవార్త:

రాష్ట్రంలోని దూదేకుల,నూర్ బాషాలకు వైఎస్సాసిపిలోనే అధిక ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని దూదేకుల నూర్ భాషా కార్పొరేషన్ చైర్మన్ రసూల్,జిల్లా అధ్యక్షులు నబిరసూల్ పేర్కొన్నారు. మంగళవారం రాయలసీమ దూదేకుల నూర్ భాషా వైఎస్సాఆర్‌సిపి నాయకుల ఆత్మీయ సమావేశం జిల్లా గౌరవ అధ్యక్షులు నిజాం,జిల్లా అధ్యక్షులు నబిరసూల్,గౌస్ పిరా,పట్నం రామాంజి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా దూదేకుల నూర్ భాషా కార్పొరేషన్ చైర్మన్ రసూల్, రాయలసీమ జిల్లాలోని నాయకులు హజరైయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని దూదేకుల,నూర్‌బాషాలకు వైఎస్సాఆర్‌సిపి అధిక ప్రాధాన్యత కల్పిస్తు వారి అభివృద్ధికి పాటుపడడం జరుగుతుందని కానీ గతంలో టిడిపి ప్రభుత్వం మాత్రం దూదుకుల,నూర్‌బాషాలను ఏ ఒక్కర్నీ పట్టించుకున్న పాపనపోలేదన్నారు. రాబో యే ఎన్నికలల్లో రాష్ట్రంలోని దూ దేకుల, నూర్‌బాషాలందరు టిడి పికి తగిన గుణపాఠం చెప్పాల న్నా ు. రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ నియోజకవ ర్గా లో పర్యటించి వైకాపా గెలుపుకు కృషి చేసి మళ్ళీ వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి సిఎంగా చేసు కోవ డం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దూదేకుల కార్పొరే షన్ డైరెక్టర్ ముర్తజా బీ,మస్తా న మ్మ, రఫి, రాయలసీమ జిల్లా లో ని దూదేకుల, నూర్ భాషా సంఘం నాయకులు, అధిక సంఖ్యలో దూదే కుల,నూర్‌బాషా కులస్థులు,వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతునన కార్పొరేషన్ చైర్మన్ రసూల్

# దేశ రాజకీయ పార్టీలలో స్థానం సంపదించుకున్న పార్టీ వైఎస్సాఆర్‌సిపి

## వైకాపా బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కె.ధనుంజయ యాదవ్.

అనంతపురం రూరల్,మార్చి 12 ప్రభాతవార్త:

దేశ రాజకీయ పార్టీలలో స్థానం సంపదించుకున్న ఎకకై పార్టీ వైఎస్సాఆర్ పార్టీనేని వైకాపా బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కె.ధనుంజయ యాదవ్,మండల కన్వీనర్లు రాధమ్మ,గోవిందరెడ్డి,ఎంపిపి వరలక్ష్మి,వైస్ ఎంపిపి కృష్ణారెడ్డి, వైఎస్సాఆర్‌సిపి నాయకులు పేర్కొన్నారు. మంగళవారం అనంత రూరల్ మండలం పాపంపేట గ్రామంలో వైఎస్సాఆర్‌సిపి 13 వసంతలు పూర్తి చేసుకుని 14 సంవత్సరంలోఅడుగు పెట్టిన సందర్భంగా ఆవిర్బావ దినోత్సవ వేడుకలు వైకాపా బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కె.ధనుంజయ యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు వైకాపా జెండా ఎగురవేసి వైఎస్సాఆర్ చిత్రపట్టానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న మహిళాలకు 50 శాతం సీట్లు ఇచ్చి రాజకీయంగా ఎదిగే విధంగా చేసిన నాయకుడు జగన్‌నేన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు మన రాష్ట్ర ం వైపు చూసే విధంగా పాలన సాగిస్తు రాష్ట్ర అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేసిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ధన్య వాదములు తెలియజేస్తున్నమ న్నారు.వచ్చే ఎన్నికలల్లో వైకాపా అత్యధిక స్థానాల్లో గెలుపొంది మళ్ళీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సిఎం అవుతారన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచు గాండ్ల క్రిష్టయ్య, ఎంపిటిసి సందీప్ యాదవ్,భారతి విజయ భాస్క ర్‌రెడ్డి,నాయకులు మునిశంకరయ్య ,లక్ష్మిరెడ్డి,సుంకన్న, ఈశ్వరయ్య, రంగం పేట రామ్మోహన్ యాదవ్, గోపాల్,మైఖేల్ ,రమేష్, వన్నూర్, నంద, వలి, వార్డు సభ్యులు రామస్వామి, ముస్తాక్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న వైకాపా నాయకులు

# ప్రజల కష్టాలను చూసి.. విని.. పుట్టిన పార్టీ వైఎస్ఆర్‌సిపి

## - సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి

శింగనమల, మార్చి 12 ప్రభాతవార్త

ప్రజల కష్టాలను చూసి విని పుట్టిన పార్టీ జగనన్న తన సుదీర్ఘ పాదయాత్రలో ప్రజల కష్టాలను చూసి విని నేను విన్నాను, నేను ఉన్నాను ఏర్పాటు చేసిన పార్టీ వైఎస్ఆర్‌సిపి అని సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మన శ్రీరామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వైఎస్ఆర్‌సిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని వైఎస్ఆర్‌సిపి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ఆవిర్భావ వేడుకల్లో సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మన శ్రీరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహ్యానికి పూలమా లలు వేసి నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్‌సిపి 13 వసంతాలు పూర్తి చేసుకుని 14వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భ ంగా కేక్‌కట్ చేసి ఆనందాన్ని పార్టీ శ్రేణులతో పంచుకున్నారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ ప్రజలకు అండగా వైకాపాను స్థాపించి ఎన్ని ఆటు పోట్లు ఎదురైనా ప్రభుత్వం ఏర్పడిన రోజు నుంచి ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పాలన సాగిస్తూ నేడు 14వ వసంతం లోకి విజయవంతంగా వైకాపాను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు తీసుసకెళ్తున్నారని ఆయన తెలిపారు. ఈ సంరద్భంగా ఆయన అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా మాజీ మండల కన్వీనర్ చెన్నకేశవులు, యూత్ నాయకులు నవీన్‌కుమార్, వైసీపీ మండల యూత్ అధ్యక్షులు మెట్ట ప్రసాద్, వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి ఎం.వీరాం జినేయులు, శ్రీనివాస్‌నాయక్, బెస్త కృష్ణమూర్తి, బాషా, వెంకటప్ప, రమణ, జెసిఎస్ కన్వీనర్ వెంకట రమణ, చింటు, కాటమయ్య, భాస్కర్‌రెడ్డి, ఎల్‌రాజు, చెవిరెడ్డి, గోపాల్‌రెడ్డి, ఉల్లికల్లు వెంకట నారాయణ, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# వైఎస్సార్‌సిపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుని సన్మానించిన పైలా నరసింహయ్య

అనంతపురం రూరల్,మార్చి12ప్రభాతవార్త:

అనంత జిల్లా నూతన వైఎస్సార్‌సిపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా ఎంపికైనా అనంత జిల్లా గుత్తికి చెందిన సీనియర్ పాస్టర్ వై.పి.బాబు వైకాపా జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్యను మంగళవారం ఆయనను మర్యాదపుర్వకంగా కలసి ఆయనకు పుష్పగుచ్చాం అందజేశారు.అనంతరం పైలా నరసింహయ్య వైపి.బాబును సన్మానించారు.ఈ సందర్భంగా వై.పి బాబు మాట్లాడుతూ అనంత జిల్లా వైఎస్సాఆర్‌సిపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా ఎంపికకు సహకరించిన అనంత జిల్లా వైకాపా అధ్యక్షులు పైలా నరసింహయ్యని మర్యాదపుర్వకంగా కలసి ఆయనకు పుష్పగుచ్చాం అందజేసి ధన్యవాదములు తెలియజేయడం జరిగిందన్నారు.ఈ సందర్బంగా పైలా నరసిం హయ్య మాట్లాడుతూ అనంత జిల్లా క్రిస్టియన్, మై నార్టీ సెల్ అధ్యక్షులుగా వై.పి. బాబు నుస్టేట్ క్రి స్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు పార్టీ అధ్యక్షు లు సిఎం వైఎస్. జగన్‌మోహ న్‌రెడ్డి ఎంపిక చే యడం చాలా సంతోషమన్నారు. నూతన అధ్యక్షులు జిల్లా లోని క్రిస్టియన్ ,మైనార్టీల సమస్యలను ఎప్పటికీ అ ప్పుడు స్టేట్ కమిటీ, సి ఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకపోయి వారి సంక్షేమంతో పాటు పార్టీ అభివృద్ధి కృషి చేయాలని నూతన అధ్యక్షునికి తెలియ జేశారు.

వై.పి.బాబును సన్మానిస్తున్న పైలా నరసింహయ్య.



# గుండెపోటుతో ఈటీవి విలేకరి మృతి

హిందూపురం, మార్చి 12 ప్రభాతవార్త

ఈ టీవి హిందూపురం రిపోర్టర్ సిద్దయ్య (సిద్ధు) గుండెపోటుతో మం గళవారం రాత్రి 9-30 గంటల ప్రాంతంలో మృతి చెందాడు. వివిధ దిన పత్రికలు, న్యూస్ ఛానళ్ళలో పనిచేసి ఎంతో చురుకైన మంచి యువకునిగా గుర్తింపు పొందిన సిద్ధు అకస్మాత్తుగా మృతి చెందడం దిగ్భ్రాంతి కలిగించింది. మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలున్నారు. విషయం తెలుసుకున్న పలువురు రాజకీయ నాయకులు, మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సిద్ధు మృతదేహాన్ని చూసి ఛలించి పోయారు.



మృతి చెందిన సిద్ధు

సిద్ధు (ఫైల్ ఫోటో)



# అన్నార్తుల ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్

## - 22 నెలలుగా నిత్యాన్నదానంగ - నెలకు రూ.5 లక్షల వ్యయం



బారులు తీరిన పేదలు



అన్న క్యాంటీన్ వాహనం

హిందూపురం, మార్చి 12 ప్రభాతవార్త

యుగాల నుండి అన్నదానానికి ఉన్న విశిష్టత మరే ఇతర దానధర్మాలకు లేదు. పేదవాడు కూడా సాటి మనిషే అని, అకలితో అలమటించే వారికి పట్టె డన్నం పెట్టాలన్న ధ్యేయంతో స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తన సొంత ఖర్చుతో అన్నా క్యాంటీన్ మొబై ల్ వాహనం ఏర్పాటు చేశారు. పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ సమీపంలో నిత్యాన్నదానాన్ని అందిస్తుండడం అభినందనీయం. మహానేత ఎన్టిఆర్ శతజయంతి వేడు కల సందర్భంగా విదేశాల్లో వున్న నందమూరి ఫ్యాన్స్ ఆర్థిక సౌజన్యంతో ఎన్టిఆర్ పుట్టినరో జు సందర్భంగా 2022 మే 23న హిందూపురంలో బాలయ్య సతీమణి వసుంధరదేవి ప్రారంభించారు. కొన్ని నెలలకే ఎన్ఆర్ ఐలు నిత్యాన్నదానాన్ని నిలిపివేసేందుకు నిర్ణయించగా వెం టనే స్పం దించిన బాలకృష్ణ తన తండ్రి పేరుతో నిర్వహిస్తున్న ఈ సేవా కార్యక్రమం ఆగిపోకూడదన్న లక్ష్యంతో తన సొంత ఖర్చుతో కొనసాగి స్తున్నారు. రోజుకు 400 మందికిపైగా టోకెన్లు మంజూరు చేస్తారు. దానికి అనుగుణంగా అన్నదానం చేస్తున్నారు. నాణ్యమైన, రుచికరమైన భోజనం కావడం తో నిరుపేదలు, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి బంధువులు, గ్రామాల నుండి పట్టణానికి పనులపై వచ్చే పేదలు, తదితరులు ఈ సదుపాయానిన వినియోగించుకుంటూ కడుపు నింపుకుంటున్నారు. భోజనం తయారీ, దానికి కావాల్సిన సిబ్బంది, పర్యవేక్షణకు ఒక సూపర్వైజర్ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం విశేషం.ప్రతి వంద రోజులకు ఒక మారు భోజనంతో పాటు చికెన్, మటన్, కోడిగుడ్డు కూడా ఉచితంగా అందిస్తు ఒడడం ఆంధ్ర ప్రదేశ్లోనే ఒక సంచలనంగా నిలిచింది. పండుగ రోజు స్వీట్ వడ్డిస్తున్నారు. కాగా రోజుకు 1600 రూపాయలు ఖర్చు అవుతుందని, నెలకు దాదాపు 5 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని తెలిసింది. గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు చౌడేశ్వరికాలనీ, శ్రీకంఠపురం, పళని నగర్, ఇందిరానగర్ ప్రాంతాల్లో నివసి స్తున్న పేదలు నిరాశ్రయులయ్యారు. ఆ కష్ట సమయంలో వారున్న చోటుకు వెళ్లి అన్నా క్యాంటీన్ ద్వారా ఆహారాన్ని అందచేశారు. ఈ బృహత్ సేవా కార్యక్రమం ఎక్కువ రోజులు జరగదని మొదట్లో ప్రత్యర్థి పార్టీలు అనుమానాలు వ్యక్తం చేశాయి. అయితే అందుకు విరుద్ధంగా దిగ్వి జయంగా అన్న సంతర్పణ కొనసాగిస్తుండడం స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

# టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబుకు పెరుగుతున్న ప్రజామద్దతు

## -నియోజకవర్గవ్యాప్తంగా తరలివస్తున్న ప్రజా,కులసంఘాలు-మద్దతు ప్రకటిస్తున్న వైనం





టిడిపి అభ్యర్థి ప్రచారంలో దూసుకుపోతున్న దృశ్యాలు



కళ్యాణదుర్గం, మార్చి 12 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ కళ్యాణదుర్గం అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబుకు రోజు,రోజుకూ ప్రజా బలం పెరుగుతోంది,ప్రజా సంఘాలు మద్దతు ప్రకటిస్తున్నారు.కుల సంఘాలు తాము సైతమంటూ అభ్యర్థి సురేంద్ర బాబును కలుసుకుని మీ వెంటే నడుస్తామని, టిడిపి విజయానికి అలుపెరగని పోరాటంలో తాము సైతం పనిచేస్తా మని సంఘీభావం ప్రకటిస్తున్నారు. మంగళవారం అమిలినేని సురేంద్రబాబు క్యాం పు కార్యాలంలోని ప్రజావేదిక వద్దకు శెట్టూరు మండలం ఎర్రబోరేపల్లి గ్రామానికి చెందిన 24 వైకాపాకు చెందిన కుటుంబాలు వచ్చి అమిలినేని సురేంద్ర బాబు అధ్వర్యంలో టిడిపిలో చేరారు. వీరందరికీ పార్టీ ఖండు వా లు కప్పి సాదరంగా అహ్వానించారు. స్థానిక బలిజ సంఘం ప్రత నిధులు శ్రీ కృష్ణదేవరాయ కళ్యాణమండపంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి, అభ్యర్థి సురేంద్రబాబును అహ్వానించి తమ సంఘం తరపున మద్దతు ప్రకటి ంచారు. ఈ సందర్భంగా సురేంద్రబాబు మాట్లాడుతూ తానెప్పుడూ ప్రజలకు అందుబాటులోనే ఉంటానని, కళ్యాణదుర్గం సమగ్రా భివృద్ధే ధ్యేయంగా పని చేస్తామని, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కృషి చేస్తామని, బలిజ సంఘ ప్రజల కోసం తానెపుడూ అందుబాటులోనే ఉంటానని పేర్కొ న్నా రు. కాగా మైనార్టీ వర్గాలు కూడా ప్రత్యేకంగా కలుసుకుని సంఘీభావం ప్రకటించారు.ఇదిలా ఉండగా మంగళవారం ఉదయాన్నే బులెట్ బండిపై కళ్యాణదుర్గం పట్టణంలో అమిలినేని సురేంద్రబాబు గుడ్ మార్నింగ్ కార్య క్ర మం నిర్వహించి పట్టణ పురవీధుల్లో టీ కొట్ల వద్ద ప్రధాన కూడళ్లలో గుమి గూడిన ప్రజలతో మాటామంతి కలుపుతూ టిడిపి అభ్యర్థిగా పరిచయం చేసుకుంటూ అందరినీ అకట్టు కునే ప్రయత్నం చేసారు.ఈ సందర్భంగా ప్రజలు తమను పరిచయం చేసుకుంటూ సంఘీభావం ప్రకటించారు.అలాగే ఉదయాన్నే మున్సిపల్ కార్మికులు టీ సర్కిల్లో వీధులను శుభ్రం చేస్తుండగా వారిని కూడా అప్యాయంగా పలకరించి వారి కష్టసుఖాలను తెలుసుకునే ప్రయత్నం చేసి అకట్టుకున్నారు. అనంతరం సాయంత్రం ప్రజావేదిక వద్ద మున్సిపాలిటీ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు, మాజీ కౌన్సిలర్లుతో ప్రత్యేక సమావేశం నిర్వహించి రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచా ్చరు కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో తాను ముందు ంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం కావాలంటే టిడిపి రావాలి

## రూరల్లో వైసిపి నుంచి టిడిపిలోకి భారీగా చేరికలు - వైసిపి కార్యకర్తలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి పరిటాల సునీత



వైసిపి నుంచి టిడిపిలోకి చేరిన వారితో మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం రూరల్,మార్చి 12 ప్రభాతవార్త:

రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం కావాలంటే తెలుగుదేశం పార్టీ అధికాంంలోకి రావాలని మాజీ మంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు. అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయతీలోని ఆదర్శనగర్, సుందరయ్య కాలనీ, జాకీర్ కొట్టాల.అలాగే కందుకూరు గ్రామా ల్లోని వైసిపి కీలక నాయ కులు,కార్యకర్తలు టిడిపిలోకి క్యూ కట్టీ రావడం జరుగుతుందని మాజీ మంత్రి పరిటాల సునీత పేర్కొ న్నారు. కక్కలపల్లి కాలనీ గ్రామ నాయకులు,ప్రజలు మాజీ మంత్రి పరిటాల సునీతకు గజామాలవేసి ఘన స్వాగతం పలికారు. .పార్టీలోకి చేరిన వారుచింటూ, సుందర్,పవన్, సాయి చరణ్, దని,సన్నీ, చరణ్, అనిల్కుమార్, మున్నా,షమీర్, నరేష్,ప్రదీప్, దీపక్, నబీరసూల్,బాబా,, ఇన్నా, ఆది,దివాకర్, నూర్, అనిల్, మధు, రవి, అల్లీఫీరా,సాయు, జయకృష్ణ, బాలాజీ, తేజ,చిన్న, అమీన్, జైనుల్లా, అభిషేక్,ఫని, నవీన్, కుమార్,హరి, గంగాధర్, మణితేజ,మోహన్, జగదీష్, చిన్న, అరుణ్, బాబా,సాయి, జగన్,లింగ,రేవంత్, మాపూజ్, యశ్వంత్, సన్నీ, భరత్,ప్రతాప్,శేఖర్ కుటుంబాలు మంగళవారం టిడిపిలోకి చేరారు గ్రామంలోని టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన బారీ బహిరంగ సభకు రాప్తాడు ఇంచార్జ్ సాకే పవన్కుమార్, టిడిపి,జనసేన మండల,స్థానిక నాయకులతో కలసి మాజీ మంత్రి పరిటాల సునీత హాజరై వైసిపి నుంచి టిడిపిలోకి చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటీలో సంఒఏమం అందించేలా నారా చంద్రబాబునాయుడు పథకాలు రూపొందించడం జరిగిందన్నారు.ప్రతి ఇంటీకి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు. మహిళాలకు ప్రతి నెల రూ.1500 ఆర్థిక సహాయం, ఇంటీలో ఎంత మంది పిల్లఉ ఉన్న వారి అందరికి అమ్మకు వందనం కింద రూ.15వేలు,ఉద్యో గాల కల్పన, నొరుద్యోగ భృతి వంటీ పథకాలు అందించడం జరుగుతుంద న్నారు.త్వరలో జరగబోయే ఎన్నికలల్లో రాష్ట్రంలోను, నియోజకవర్గంలోను వైసిపి ఖాళీ కావడం ఖచ్చితంగా జరుగుతుందని అదే విధంగా రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రావడం జరుగుతుందన్నారు.కావున పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి మండలంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని వైసిపి నుంచి చేరిన కుటుంబాలకు ఆమె తెలియజేశారు.అనంతరం గ్రామంలో ఆమె నాయకులతో కలసి బాబు ష్యూరిటీ భవి ష్యత్కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించి ఇంటీఇంటీకి తిరిగి 6 పథకాలను వివరించారు.రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న టిడిపి కార్యకర్త వినోద్ను ఆమె పరామర్శించి రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ,మాజీ జెడ్పిటిసి వేణుగోపాల్, క్లస్టర్ ఇంచార్జ్లు జయకృష్ణ, రఘుతో పాటుజనసేన,టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికల్లో స్వతంత్ర్య అభ్యర్థిగా ఉమామహేశ్వరనాయుడు



ఉమామహేశ్వర నాయుడు

కళ్యాణదుర్గం, మార్చి 12 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం మాజీ ఇన్చార్జి టిడిపి నేత ఉమమహేశ్వరనాయుడు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్దమౌ తున్నట్లు ఉమా వర్గీయులు బాహాటంగానే ప్రకటిస్తున్నారు. ఈనెల 14వ తేదిన ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించాక స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేసే అంశాని న్ని దృవీకరించేందుకు సిద్దమవుతున్నట్లు పేర్కొంటున్నారు. కళ్యాణ దుర్గం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా ఐదేళ్లపాటు కష్టపడి చేసినా, కష్టపడిన నాయకులకు ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించిన అధినేత చంద్రబాబునాయుడు అనూహ్యంగా ప్రముఖ కాంట్రాక్టర్ అమిలినేని సురేంద్ర బాబుకు కళ్యాణదుర్గం టిడిపి టిక్కెట్టును ప్రకటించిన సంఘటన నియోజకవర్గంలో సంచలనమే సృష్టించింది.గతం ఒకసారి పరిశీలిస్తే కళ్యాణదుర్గం నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయచౌదరికి, ఇన్చార్జిగా ఉన్న ఉమామహేశ్వరనాయుడుకు మధ్య వర్గపోరాటంలో పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొని ఉండేది. అధిపత్యం కోసం పార్టీ కార్యక్రాలను నువ్వా-నేనా అంటూ పోటాపోటీగా నిర్వహించేవారు. అన్ని కార్యక్రమాలు ఇన్చార్జి అధ్వర్యంలోనే జరగాలని ఒక సందర్భంలో హెచ్చిరి ంచినా మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయచౌదరి వర్గం తగ్గేదేలే అంటూ కార్యక్రమాలు నిర్వహించేవారు.వర్గభేదాలు విడనాడి కలసి పనిచేయాలని పార్టీ పలుమార్లు అదేశించినా అవేవీ కార్యరూపం దాల్చలేదు,అధినేతతో వన్ టూ వన్ సమావేశాలు జరిగిన సందర్భంగా ఇన్ఛార్జికి టిక్కెట్టు ఇస్తే తాము ఓడించేందుకు పనిచేస్తామని హనుమంతరాయచౌదరి వర్గం తేల్చి చెప్పడంతో పాటు స్థానికులుగా సీనియర్లుగా ఉన్న తమలో ఒకరిని టిక్కెట్టు ఇవ్వాలని, అలాకాని పక్షంలో వేరెవరికైనా టిక్కెట్టు ఇచ్చిన అభ్యంతరం లేదని కరాఖండిగా తేల్చేశారు. అయితే నియోజకవర్గంలో ఏర్పడిన పరిస్థితులు సర్దుకుంటాయని భావించిన ఉమా వర్గం పార్టీ అదేశాలను, అంధోళనా కార్యక్రమాలను క్రమశిక్షణ కల్గిన సైనికుడుగా తన వెంట నడిచే కార్యకర్తలతో కలసి సమర్థవంతంగా నిర్వహి ంచారు. రాష్ట్రస్థాయిలో 6వ స్థానంలో నిలిచి ప్రశం సలు అందుకున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ తనకే టిక్కెట్టు ఇస్తుందని, అన్ని పరిస్థితులు సర్దుకు ంటాయని భావించారు. అయితే నియోజకవర్గంలో వర్గపోరు కొనసాగుతూనే ఉన్న నేపథ్యంలో ఎన్నికల సమయంలో అధినేత ఇరు వర్గాలకు కాకుండా గతంలో టిక్కెట్టు ఇచ్చి తృటిలో అవకాశం చేజార్చు కున్న అమిలినేని సురేంద్రబాబును ప్రకటించా రు. ఈ ప్రకటన వెలువడినా అధికారికంగా ప్రకటించలేదని ఎదురు చూస్తు న్న సందర్భంలో జిల్లాకు చెందిన నేతలు కొందరు ఇచ్చి సూచనల మేరకు ఉప్పు-నిప్పుగా ఉన్న హనుమంతరాయచౌదరి, ఇన్ఛార్జి ఉమామహేశ్వ రనాయుడు విభేదాలు విడనాడి కలసి పోయామని మీడియా సమావేశం పెట్టి ప్రకటించినా అప్పటికే జరగాల్సి న నష్టం జరిగిపోయింది. చివరకు అమిలినేని సురేంద్రబాబునే అభ్యర్థిగా అధికారికంగా ప్రకటించింది. ఈ అనుకోని పరిస్థితులు ఉమామహేశ్వరనాయుడు తీవ్ర దిగ్భ్రాంతిరి గురయ్యారు. ఈ నేపథ్యంలో అలస్యంగానైనా కార్యకర్తలను సమావేశం పరచి స్వతంత్ర్య అభ్యర్థిగానైనా పోటీ చేసేందుకు సిద్ధపడినట్లు ప్రకటించారు. మరి ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే సమయంలో ఏ పరిస్థితులు చోటు చేసుకుంటాయో వేచి చూడాల్సి ఉంది.

# అర్హులందరికీ రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే కేతిరెడ్డి



ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

ధర్మవరం రూరల్, మార్చి 12 ప్రభాతవార్త

అర్హతగల పేదలందరికీ ఇంటి పట్టాలు ఇవ్వడమే ప్రభుత్వము ముఖ్య లక్ష్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వె ంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వ కాలేజీ క్రీడా మైదానంలో నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్లోనే ఏ ప్రభుత్వము చేయని ప్రభుత్వ సంక్షేమ పథకాలను నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి అమలు పరచడం ప్రజల అదృష్టమని తెలిపారు. ఇందులో బాగంగానే ప్రభుత్వం ధర్మవరంలో 13, 350 మందికి ఇంటి పట్టాలు ఇవ్వగా, 6,546 మంది రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. నా నియోజకవర్గంలో ఎన్నో అభి వృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల మన్ననలను కూడా పొందడం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా నియోజకవర్గ ప్రజలు మరోసారి జగన్మోహన్రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు మీ ఆశీస్సు లు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ కమిషనర్ రామ్కుమార్, అసిస్టెంట్ కమిషనర్ మధు సూధన్రెడ్డి, చైర్మన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మన్లు షమీం బేగం, వేముల జయ ంరామి రెడ్డి, మాజీ వైస్ చైర్మ న్లు, పట్టణ వార్డు కౌన్సి లర్లు, మున్సి పల్ మేనేజర్ ఆనంద్కుమార్, శివ, ఈఈ సత్యనారాయణ, శానిటరీ సెక్షన్, సచివాలయ ఉద్యోగులు, వార్డు ఇన్చార్జ్లు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉంతకల్లు గ్రామం నుండి ప్రజలు మెట్టును ఉరికిస్తారు

## వట్టి మాటలు తప్పా ఎందుకు పనిరాని మెట్టు - మెట్టు నిసొంత గ్రామంలో పదిమందికైనా ఉపాధి కల్పించావా...మాజీ మంత్రి కాలవ ధ్వజం



శంఖారావం సభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ

బొమ్మనహాళ్, మార్చి 12 ప్రభాతవార్త:

ఈ సార్వత్రిక ఎన్నికలు సమర్థునికి అసమర్థునికి, పనిచేసే వారికి పనికి మాలిన వారికి జరిగే యుద్ధమని ఈ యుద్ధంలో ఉంతకల్లు గ్రామంలోని మెట్టు గోవిందరెడ్డి మెజార్టీ తెచ్చుకోలేడని, ఆగ్రామం నుండి ప్రజలు మెట్టును ఊరికిస్తారని, వట్టి మాటలు తప్ప ఎందుకు పనికి రాని మెట్టుకు ఎమ్మెల్యే పదవి అవసరమా అని మాజీ మంత్రి, టిడిపి పోలిట్బ్యూరో సభ్యులు, తెదేపా అభ్యర్థి కాలవ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. మంగళవారం మండలంలోని ఎల్బినగర్ గ్రామంలో మండల కన్వీనర్ బలరాంరెడ్డి అద్యక్షతన శంఖారావం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాలవ శ్రీనివాసులు హాజరై సభను ఉద్దేశించి మాట్లాడారు. వైసీపీ నియోజక వర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి సొంత గ్రామమైన ఉంతకల్లులో మెజార్టీ తెచ్చుకోలేని అసమర్థుడని, ఉంతకల్లులో టిడిపికి మెజార్టీ వస్తుందని దీన్ని ఆపగలవా అంటూ సవాల్ విసిరారు. మెట్టు గోవిందరెడ్డి ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీ గా, ఏపిఐఐసి ఛైర్మెన్గా పధువులు అనుభవించిన ఆయన సొంత నరగామంలో పదిమందికైనా ఉపాధి కల్పించాడా అని విమర్శించారు. ఉంతకల్లు గ్రామంలోని ఐదు టిఎంసిల నీటి సామర్థ్యం డ్యాం నిర్మించేందుకు శ్రీకారం చుట్టానని, మెట్టు గోవిందరెడ్డి ఒక చెక్ డ్యామ్ అయినా నీటి కుంట నిర్మించలేని అసమర్థుడన్నారు. గత ఐదేళ్ల తెలుగుదేశం ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉండి రాయదుర్గం నియోజకవర్గానికి రూ.4500కోట్లు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేశానని గర్వంగా చెప్పుకుంటున్నానని, 14ఏళ్లు పదవులు అనుభవించి మెట్టు గోవిందరెడ్డి ఐదు పనులైనా చేశాడా అని ప్రశ్నించారు. 50సెల్ఫీ చాలెంజ్ చేస్తున్న నాతో పోటీ తట్టుకోగలవా అన్నారు. బెంగళూరులో వ్యాపారాలు చేసుకోకుండా నీ కేందుకు ఈ రాజకీయాలని ఆయన విమర్శించారు. టిడిపి కార్యకర్తల శక్తి ముందు జగన్మోహన్రెడ్డి తట్టుకోలేరని ఆయన అన్నారు. తొమ్మిది సార్లు కరెంటు బిల్లు పెంచి నిత్యావసర ధరలు పెంచి సామా న్యులను నడ్డి విరిచారని పేర్కొ న్నారు. బాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అనేక సంక్షేమ పథకాలు అందుతాయని మహిళలకు ఉచిత ప్రయాణం, ఏడాదికి వంటగ్యాస్ సిలిండర్లు, 50ఏళ్లకే బిసీలకు ఫించన్లు, బిసీలకు రక్షణ చట్టం తీసుకొస్తామని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతం రావాలంటే చంద్రబాబు అధికారంలోకి రావాలన్నారు. వైసీపీలో ఎవరూ ఉండడం లేదని ఊర్లు ఊర్లు ఖాళీ అవుతున్నాయని, ఐదేళ్ల కష్టాలు నష్టాలను తట్టుకున్న మీకు ఈ ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని ఆయన హితువు ఫలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు ఉపాద్యక్షుడు కొండాపురం కేశవరెడ్డి, నియోజకవర్గం తెలుగు రైతు ఉపాద్య క్షుడు ఎర్రగంట్ల వెంకటేశులు, చంద్రహాస్, కొత్తపల్లి మల్లికార్జున, తిమ్మరాజు, మహేంద్ర, కేశప్ప, ముల్లంగి నారాయణస్వామి, ముల్లంగి బాస్కర్, పయ్యావుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత పరిశ్రమకు పూర్వ వైభవం తెచ్చే బాధ్యత మాది..!

## - చేనేత కార్మికులతో ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్



హాజరైన చేనేత కార్మికులు

ఉరవకొండ, మార్చి 12 ప్రభాతవార్త

వ్యవసాయం తరువాత ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తున్న చేనేత పరిశ్ర మకు పూర్వ వైభవం తెచ్చే బాధ్యతను అధికారంలోకి రాగానే బీజేపీ -టీడీపీ -జనసేన కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ భరోసా ఇచ్చారు. పట్టణంలోని స్థానిక ఉరగాద్రి చౌడేశ్వరి కళ్యాణ మండపంలో మంగళవారం చేనేత కార్మికుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోవున్న సమయంలో ఆదరణ పథకం ద్వారా చేనేత కార్మికులకు రాయితీతో మగ్గం సామాగ్రిని అందించామన్నారు. ముడి పట్టు దారం కొనగోలు చేస్తే 1000 రూపాయలు రాయితీ అందించి హెల్త్ ఇన్సూ రెన్స్ స్కీమ్లను పకడ్బందీగా అమలుచేసి పింఛన్లు ఇచ్చి ఆదుకోవడం జరిగిందన్నా రు. వైసీపీ ప్రభుత్వం వీటినన్నింటినీ పక్కనబెట్టి నేతన్న నేస్తం అంటూ సాయం కొంత సాయం అందిస్తూ చేతులు దులుపు కొంటోందన్నారు. చేనేత ఉత్పత్తులు విక్రయి ంచుకోవడానికి మార్కె టింగ్ సౌక ర్యం, మంచి ధరను కల్పించే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుం టుందని త్వరలో జరిగే ఎన్నికల్లో మద్దతునివ్వాలని కోరారు. ఈ సమావేశ ంలో వేల్పుల శ్రీనివాసులు, నున్నా రంగనాయకులు, విశ్వనాధ్, కాశీనాధ్, కొమ్మసాని బాలచంద్ర, నిమ్మల ప్రసాద్, అమరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ నివారణ చర్యలు చేపట్టాలి - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, మార్చి 12 ప్రభాతవార్త

వేసవిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బ నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో హీట్వేవ్పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశాన్ని నిర్వహి ంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వడదెబ్బ తగల కుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్య ంలో స్వచ్ఛంధ సంస్థలతో, అధికారులతో చలివేంద్రాలు ఏర్పాటు చేయాల న్నారు. జిల్లా డివిజన్, మండల స్థాయి అధికారులు నిరంతరం అప్ర మత్తం గా వుండాలన్నారు. ఉపాధి హామి పనులు జరిగే చోట షెడ్ నెట్స్, తాగునీ టిని ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలకు ఎక్కడా తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వడదెబ్బ తగలకుండా ఎలాంటి జాగ్రత్త చర్యలు తీసుకోవాలనే అంశంపై టివిల్లో, ఆల్ ఇండియా రేడియో ద్వారా ప్రజలకు సూచనలు తెలియ చేయాలన్నారు. పిల్లలు ఇబ్బంది పడకుండా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, ఒఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీరు అందుబాటులో వుంచాలని సూచి ంచారు. పరీక్షలు జరుగు తున్న సమయంలో విద్యార్థు లు ఇబ్బంది పడకుండా జాగ్ర త్తలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ క్యాం పులను ఏర్పాటు చేయాలన్నారు. ఎండలు పెరిగిపోతున్న సమ యంలో అన్ని రకాల చిన్న పాటి జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశిం చారు. ఈ సమావేశంలో డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, ఎస్డిసి ఆనంద్, డిఆర్డిఎ పిడి నరసింహారెడ్డి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిఎంహెచ్ఒ డాక్టర్ ఈబి.దేవి, డ్వామా పిడి వేణుగోపాల్రెడ్డి, డిఇఒ వరలక్ష్మి, మున్సిపల్ ఆర్డి పివిఎస్ ఎన్ మూర్తి, సిపిఒ అశోక్కుమార్రెడ్డి, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఇ ఇహషాన్బాష, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమాన్ని, అభివృద్ధిని అందించాం.. మరోమారు ఆశీర్వదించండి

## - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, మార్చి 12 ప్రభాతవార్త

గత ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు సంక్షేమంతోపాటు నగరాభివృద్ది చేశామని, మరోసారు సంక్షేమం అభివృద్ధి కొనసాగేందుకు ఆశీర్వదించాలని అనంతపురం అర్బన్ఎమ్మెల్యే అంనంత వెంకటరామిరెడ్డి కోరారు. నగర ంలోని 49వ డివిజన్పరిధిలో స్థానిక కార్పొరేటర్ మునిశేఖర్తో కలిసి ఇంటిం టికీ వైసీపీ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనంత వెంటకరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించి బ్రౌచర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంటకరామిరెడ్డి మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని రీతిలో నగరంలో రోడ్లు, డ్రైనేజీల తోపాటు మౌలిక వసతుల కల్పనతోపాటు తమప్రభుత్వంలో అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. పేదలు నివశించే ప్రాంతాల అభివృద్ధికి అత్యధికప్రాధాన్యత ఇచ్చామన్నారు. ప్రతి కుటుంబానికి అర్హత ప్రామా ణికంగా సంక్షేమ పథకాలు అందిం చామన్నారు. మరోమారు ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా వైసీపీ 14వ ఆవిర్భావ దినోత్స వ వేడుక లను పురస్కరించుకుని పార్టీ జెండా ఎగురవేసి దివంగత నేత వై ఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా వైసీపీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




పార్టీ ఆవిర్భావ వేడుకల్లో వైసీపీ నేతలు

అనంతపురం సిటీ, మార్చి 12 ప్రభాతవార్త

వైఎస్ఆర్సిపి జిల్లా కార్యా లయంలో 14వ ఆవిర్భావ వేడుకలను మంగళవారం ఘ నంగా నిర్వహించారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహ య్య ఆధ్వర్యంలో నిర్వ హించిన కార్యక్రమంలో పెను కొండ ఎమ్మెల్యే, అనంతపురం పార్లమెంట్ సమన్వయ కర్త శంకర్నారాయణ, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ తదితర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ .జగన్మోహన్రెడ్డి దివంగత నేతవైఎస్ఆర్ స్ఫూర్తితో పేదలకు మంచి చేయాలన్న సంకల్పంతో వైఎస్ఆర్ సిపిని ప్రారంభించారన్నారు. ప్రతిపక్ష నేతగా ముఖ్యమంత్రిగా అనునిత్యం ప్రజలకు మేలు చేయాలన్న సంకల్పం తోనే పని చేస్తున్నారన్నారు. దేశానికి ఆదర్శంగా ముఖ్యమంత్రి సుపరిపాలన అందిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో 175 నియోజకవర్గా ల్లో వైసీపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్ర మంలో పలువురు నేతలు అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తండ్రికి తగ్గ తనయుడు సీఎం జగన్



సిసిరోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి

కదిరి, మార్చి 12 ప్రభాతవార్త

దివంగత నేత వైఎస్.రాజశేఖర్రెడ్డి ప్రజా సంక్షేమానికి పాటు పడ్డాడని నిరంతరం ప్రజల గురించి ఆలోచించే గొప్పనాయకుడని తండ్రికి తగ్గ తనయుడు ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్రెడ్డి, దివంగత నేత వైఎస్ఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ రాష్ట్రంలో పెద్ద ఎత్తున సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రూరల్ మండలపరిధిలోని మల్లయ్యగారిపల్లి నుంచి కారెడ్డిపల్లి, కొత్తపల్లి వరకు 1.20 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్రెడ్డి సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా 139 గ్రామాలకు అప్రోచ్రోడ్లను నిర్మించామన్నారు. వైకాపా ప్రభు త్వం రాష్ట్రంలో ప్రజా సంక్షేమానికి పాటు పడుతోందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.గ్రామీణప్రాంతాల్లో పెద్ద ఎత్తున అభివృది ్ధ కార్యక్రమాలు చేపట్టామన్నా రు. గ్రామ/వార్డు సచివాలయ, వాలెంటరీ వ్యవస్థలను తీసుకొచ్చి నేరుగా అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ పథకా లు అందజేశామన్నారు. వివక్ష తకు తావు లేకుండా పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత జగన్మో హన్రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతి నిధులు, అధికారులు, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.